www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 220 మంగళవారం, మే 05, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

తెలంగాణ | ఆంధ్రప్రదేశ్

9866330400



# తమిళనాడు కొత్త చరిత్ర
# ఆవిష్కృతం

● ద్రవిడ పార్టీల పాలనకు చరమగీతం ● అనూహ్యంగా దూసుకు వచ్చిన విజయ్ పార్టీ ● మ్యాజిక్ ఫిగర్‌కు చేరువగా టివికె ● ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందు చేసిన ఫలితాలు ● తమిళనాడు సిఎం స్టాలిన్ ఘోర పరాజయం ● ఆయన బాటలోనే అత్యధిక మంత్రులు ఓటమి

● పెద్దగా ప్రభావం చూపని బిజెపి నేతలు

**చెన్నై,మే 4 :** తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతమయ్యింది. అనూహ్యంగా దూసుకు వచ్చిన నటుడు విజయ్ పార్టీ తమిళనాట జెండా పాతింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ ద్రవిడ పార్టీలను మట్టి కరిపించింది. అధికార డిఎంకెను ఓ కుమ్ము కుమ్మింది. తమిళనాట హిందీ వ్యతిరేకత, దక్షిణాదికి అన్యాయం అంటూ హుంకరించిన సిఎం స్టాలిన్ పార్టీ ఓడడమే గాకుం డా స్వయంగా ఆయన కూడా ఓడిపోయారు. తెలం గాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళిసై సైతం వరుసగా రెండోసారి ఓటమిదిశలో ఉన్నారు. ఒకప్పటి తన అనుచరుడు, డిఎంకె పార్టీ నేత చేతిలో దారుణంగా ఓటమి చెందారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం విజయం దిశగా మిగతా2లో...



# ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

● భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు ● భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు ● బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి ● గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం ● అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం ● తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా ● బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సవంలో మోడీ

**న్యూఢిల్లీ,మే 4 :**ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారని అన్నారు. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. అని ప్రధాని అన్నారు. నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. మిగతా2లో...

# కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది

● వ్యూహాత్మకంగా ప్రచార సరళి ● కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్ గౌడ్ తదితరుల ప్రశంసలు



**హైదరాబాద్,మే 4 :**కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఘన విజయం సాధించడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చరిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. కేరళలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, నాయకులు ప్రచారం నిర్వహించడం.. తెలంగాణ పాలన చూసి ఓట్లు వేయాలని కోరడం చాలా ప్రభావం చూపించింద న్నారు. కేరళలో విజయం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని.. మరోసారి విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించిందని వెల్లడించారు. తమిళనాడులో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు మిగతా2లో...



# ఆ మూడు రాష్ట్రాలు మార్పు కోరుకున్నాయి

- ఎన్‌డిఎ విజయంపై పవన్ అభినందనలు

**అమరావతి,మే 4 :**తమిళనాడు, కేరళం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రజలు ఈసారి మార్పును బలంగా కోరుకున్నారని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆ మార్పును తమ తీర్పు ద్వారా స్పష్టంగా తెలియజేశారని పేర్కొన్నారు. అస్సాం, మిగతా2లో...

# ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

తమిళనాడు ఫలితమే ఇందుకు నిదర్శనం

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పోస్ట్



2లో



# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- కొనుగోళ్లు లేక అన్నదాతల ఆగమాగం
- శనగ పంట చేతికి వచ్చినా కొనుగోళ్లు ఏవీ
- సదాశివపేటలో రైతులను పరామర్శించిన కెటిఆర్


**సంగారెడ్డి,మే 4 :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు.రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు. సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు మిగతా2లో...

# అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

- ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు ఆదేశాలు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్,మే 4 :**అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా మిగతా2లో...



వివరాలు 5లో

'గ్రాండ్ సెవెన్ హిల్స్' హోటల్ ను వదిలేసిన

# హైడ్రా

గ్రాండ్ హోటల్ వెనక ఉన్న గాడ్ ఫాదర్ ఎవరు..

# బెంగాల్ గెలుపుతో విపక్షాల్లో వణుకు

● తెలంగాణలోనూ బిజెపి గెలుపు తథ్యం ● అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 10న ప్రధాని సభ:ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి



**హనుమకొండ,మే 4 :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సాధించిన ఘన విజయం తర్వాత విపక్షాల్లో వణుకు మొదలైందని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. హనుమకొండలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. 2028 అసెంబ్లీ ఎన్నికలకు పునాది వేసేందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10న హైదరాబాద్ వస్తున్నారని చెప్పారు. లక్ష మందితో ఈ భారీ సభ అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా జరగనుందన్నారు.

మిగతా2లో...

# తమిళనాడు కొత్త చరిత్ర ఆవిష్కృతం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. మంత్రులు చాలామంది ఇంటి ముఖం పట్టారు. ఇక టీవీకే చీఫ్ విజయ్.. పెరంబూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తాజా సమాచారం ప్రకారం టివికె 108 స్థానాల్లో, 59 స్థానాల్లో డిఎంకె, 44 స్థానాల్లో అన్నాడీఎంకే అభ్యర్థులు లీడింగ్‌లో ఉన్నారు. చెన్నై, చంగల్‌పట్టు, కంచీపురం, తిరువల్లూరులో టివికె విజయ కేతనం ఎగురవేసింది.వాస్తవానికి ఈ ప్రాంతాల్లో ద్రావిడ్ పార్టీల ఆధిపత్యం ఉండేది. సెంట్రల్ తమిళనాడులోనూ టీవీకే మంచి పోటీ ఇచ్చింది. తిరుచిరాపల్లి, తాంజావురు, కరూర్, పెరంబలూరు, అరియాలూరు, నాగపట్టణం, తిరువరూరు, పుదుకొట్టై, మలదుతరై జిల్లాలో టివికె గట్టి పోటీనిచ్చింది. దీంతో దళపతి ఇక కొత్త సిఎంగా కావడం అనివార్యం అయ్యింది. చిన్నా చితక పార్టీలు లేదా అన్నడిఎంకెతో పొత్తు కుదిరితే సరిపోతుంది. మొత్తంగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం ద్వారా ఎన్నికల బరిలోకి దిగిన ఆయన, దశాబ్దాలుగా రాష్ట్రాన్ని ఏలుతున్న ద్రావిడ పార్టీలను విస్మయానికి గురిచేశారు. తాజా ట్రెండ్స్ ప్రకారం, విజయ్ నేతృత్వంలోని టీవీకే ఏకంగా 109 స్థానాల్లో ముందంజలో ఉండి, రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించే దిశగా దూసుకుపోతోంది. సినిమా స్టార్‌లు రాజకీయాల్లో రాణించలేరన్న అపవాదును చెరిపివేస్తూ, విజయ్ తన సినీ పాపులారిటీని ఓట్లుగా



మార్చుకోవడంలో సఫలమయ్యారు. తద్వారా దివంగత నేతలు ఎన్టీ రామారావు, ఎంజీ రామచంద్రన్, జయలలిత వంటి దిగ్గజాల సరసన ఆయన నిలిచారు. 1977 తర్వాత తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకే కాకుండా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయడం ఇదే తొలిసారి.పార్టీ అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ.. 'ఇది కుటుంబ రాజకీయాలకు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు. ఎవరి మద్దతు లేకుండానే మేము సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం' అని ధీమా వ్యక్తం చేశారు. విజయ్ నివాసం వద్ద ఆయన కుటుంబ సభ్యులు పార్టీ గుర్తు అయిన 'విజిల్' సాంగ్‌తో సంబరాలు చేసుకున్నారు. మెజారిటీ మార్కు 118కి టీవీకే చేరువలో ఉంది. చిన్న పార్టీల మద్దతుతో లేదా స్వతంత్రంగా విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ, జెండాలు ఊపుతూ పండుగ చేసుకున్నారు. ఇకపోతే ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఓడిపోయారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన..టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. కొళత్తూరు నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన సీఎం ఈ ఎన్నికల్లో విజయం సాధించలేక పోయారు. 1996 తర్వాత స్టాలిన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ టీవీకే గెలుపు దిశగా దూసుకుపోతోందిఅయితే టీవీకే మెజారిటీకి అతి దగ్గరలో ఆగిపోయిన పక్షంలో ఆ పార్టీ మద్దతు తీసుకునే అవకాశాలను తోసిపుచ్చలేమని అంటున్నారు. కాగా, సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలెయెన్స్‌లో భాగంగా డీఎంకేతో కాంగ్రెస్, సీపీఎం పొత్తు పెట్టుకున్నాయి. ట్రెండ్స్ ప్రకారం కాంగ్రెస్ 5 స్థానాల్లో, సీపీఐ రెండు స్థానాల్లో, సీపీఎం ఒక స్థానంలో గెలుపునకు చేరువలో ఉన్నాయి. డీఎంకేతో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్నప్పటికీ ఆ పార్టీలోని కొందరు టీవీకే పట్ల సానుకూలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని కాంగ్రెస్‌లోని ఒక వర్గం మొదట్నించీ పట్టుపడుతోంది. అయితే చివరి నిమిషంలో డీఎంకేతోనే కలిసి పోటీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తీసుకునే అవకాశాలు బలంగా ఉన్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా ప్రభుత్వం ఏర్పాటులో భాగంగా టీవీకే ఇటు కాంగ్రెస్‌తో పాటు ఐయూఎంఎల్, డీఎండీకే, లెఫ్ట్ పార్టీల సాయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. డాక్టర్ అన్బుమణి రామదాస్ సారథ్యంలోని పీఎంకే మద్దతును కూడా టీవీకే కూడగట్టవచ్చని చెబుతున్నారు. ఏదిఏమైనా పూర్తి ఫలితాలు వెలువడిన తర్వాతే టీఎంకే వ్యూహరచన ఉంటుందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.

# ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

'మోదీ మోదీ' నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది. దేశంలో 20కిపైగా రాష్ట్రాల్లో భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయి. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకూ నెగ్గాం. గంగానది ఆశీర్వాదం వల్లే ఈ విజయాలు దక్కాయి. బ్రహ్మపుత్ర ఆశీర్వాదం వల్ల అస్సాంలోనూ హ్యాట్రిక్ సాధించాం. పుదుచ్చేరిలో 2021లో ఇచ్చిన హామీలను మేం నెరవేర్చాం. బెంగాల్‌లో గెలుపుతో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుంది. ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవని ప్రకటించారు. సుపరిపాలన అందించినందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు. తమ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే భాజపా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టాక ఆయన మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు. అభ్యుదయ బెంగాల్ కోసం ఆయన కలలుగన్నారని, అది ఇన్నేళ్ల తర్వాత వాస్తవ రూపం దాల్చిందని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇచ్చారని చెప్పారు. బెంగాల్‌లో మార్పుకోరుతూ పవనాలు బలంగా వీచాయని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే సుపరిపాలన అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని ప్రశంసించారు. స్సాంలో బీజేపీ-ఎన్డీయేను ప్రజలు మరోసారి ఆశీర్వదించారని, అభివృద్ధికి ప్రజలు బాసటగా నిలిచారని ప్రధాని కొనియాడారు. తిరుగులేని తీర్పునిచ్చిన అస్సాం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వోతో ముఖాభివృద్ధికి భరోసాగా ఉంటామన్నారు. దశాబ్దాలుగా పార్టీ, కూటమి ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషి చేసిన బీజేపీ-ఎన్డీయే కార్యకర్తలను అభినందించారు. ముఖ్యమంత్రి ఎన్.రామస్వామి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం టాక్ రికార్డు, సుపరిపాలనకు మరోసారి పట్టం కట్టిన పుదుచ్చేరి ప్రజలకు మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలకు అభినందనలు చెప్పారు. ఎన్డీయేకు మద్దతుగా ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసమస్యలు, వారి జీవనప్రమాణాల మెరుగుదలకు తాము ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. తమిళనాడు ప్రగతి, ప్రజాక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, ఢిల్లీ

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా గోస పుచ్చుకుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులకు సమయానికి రైతుబంధు వేసిన చరిత్ర కేసీఆర్‌ది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా అన్నదాతలను వేధిస్తోందని అన్నారు. ఆంక్షలు లేకుండా పంటలు కొన్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరి, జొన్నలు, శనగ పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ కదం తొక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే వారం రోజుల పాటు కొనుగోలు కేంద్రాలను పరిశీలిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

- తమిళనాడు ఫలితమే ఇందుకు నిదర్శనం
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పోస్ట్



**హైదరాబాద్,మే 4 :** ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థలు, నాయకుల అధికార దాహంతో ప్రజలు విసిగిపోయారని, భ్రష్టుపట్టిన ఈ చరిత్రను మార్చడానికి కొత్త రాజకీయ శక్తులు ఉద్భవించాల్సిన సమయం ఆసన్నమైందని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు. తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాదని, అది దేశం మొత్తానికి ఒక బలమైన సంకేతమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం.. తెలంగాణలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనతో ప్రజలు విసిగిపోయారని భావిస్తున్న కవిత, తన కొత్త పార్టీని ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులో సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా వచ్చిన మార్పును ఉదహరిస్తూ, తెలంగాణలో కూడా అటువంటి మార్పు అనివార్యమని కవిత పరోక్షంగా హెచ్చరించారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న పార్టీలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని.. అందుకే ప్రజలు ఇప్పుడు కొత్త గొంతుక కోసం ఎదురుచూస్తున్నారని ఆమె ఈ పోస్ట్ ద్వారా చెప్పుకొచ్చారు. పాత రాజకీయ శక్తుల వల్ల వ్యవస్థ దెబ్బతిందని, దానిని ప్రక్షాళన చేయాలంటే సరికొత్త సిద్ధాంతాలతో కూడిన నాయకత్వం రావాలని ఆమె బలంగా విశ్వసిస్తున్నారు. తన పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' కొత్తది కావడం వల్ల, ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారుతుందని, పాత శక్తులకు కాలం చెల్లి కొత్త శక్తులు అధికారంలోకి వస్తాయని ఆమె ధీమాగా ఉన్నారు. మార్పు అనేది సమాజానికి సహజమని, తమిళ ప్రజల చైతన్యం తెలంగాణలో కూడా కనిపిస్తుందని ఆమె విశ్లేషించారు. కవిత మాటలు అధికార పక్షాలకు సవాలు విసిరేలా ఉండటమే కాకుండా, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఆమె తన పార్టీ పాత్రను ఎంత కీలకంగా భావిస్తున్నారో స్పష్టం చేస్తున్నాయి.తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసిన వేళ, తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కవిత చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# ఆ మూడు రాష్ట్రాలు మార్పు కోరుకున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తమ ప్రాభవాన్ని నిలబెట్టుకున్న ఎన్డీఏకు ఈ సందర్భంగా పవన్ శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రజల నమ్మకాన్ని పొందేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొన్ని సంవత్సరాలుగా కృషి చేశారని, ఇప్పుడు దానికి ఫలితం దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వం లో పశ్చిమ బెంగాల్ ఉంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సురక్షితంగా ఉంటామన్న విశ్వాసంతోనే ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని పవన్ అన్నారు. ఈ భారీ విజయానికి భాగస్వాములైన మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ నేత సువేందు అధికారికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అస్సాం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి మరోమారు విజయాన్ని సాధించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మకు, పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమికి విజయాన్ని మళ్లీ అందించిన ఎన్.ఆర్.కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి రంగసామికీ పవన్ అభినందనలు తెలిపారు. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే మంచి విజయాన్ని సాధించిన విజయ్‌ను మనసారా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్నాడీఎంకే- బీజేపీ కూటమి పోరాటం బలంగా సాగిందని, అదే విధంగా కేరళంలోనూ మెజారిటీ ఓటర్లు మార్పునే కోరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ నాయకత్వానికి కూడా డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల పోరాటంలో విజయం సాధించిన అందరికీ పవన్ కల్యాణ్ పేరుపేరున శుభాభినందనలు తెలియజేశారు.

# బెంగాల్ గెలుపుతో విపక్షాల్లో వణుకు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో కూడా ఎస్ఐఆర్ అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.. 'వచ్చే రెండు రోజులు కేసీఆర్‌కు టీవీని దూరంగా ఉంచండి, లేదంటే ఆయనకు గుండెపోటు వచ్చే అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. కొందరికి పార్టీలు పెట్టడం, డబ్బులు వసూలు చేయడం బిజినెస్‌గా మారిందని, కేసీఆర్‌తో ఎలాంటి పొత్తులూ ఉండన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రెండేళ్లు నాన్చి సీబీఐకి అప్పగించారు. సీబీఐ తన పని తాను చేసుకుపోతుంది. తెలంగాణలో ఆస్తులు అమ్ముకుంటే తప్ప ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చే పరిస్థితి లేదు. ఇక రాష్ట్రంలో అభివృద్ధి పనుల గురించి ఏం మాట్లాడతాం. సన్నబియ్యం ఇస్తున్నామని సీఎం రేవంత్ అంటున్నారు.. వాస్తవానికి ఆ బియ్యం ఇస్తుంది నరేంద్ర మోదీనే. కేసీఆర్ పెట్టిన పంగనామాలను రేవంత్ రెడ్డి కంటిన్యూ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని అన్నారు.

# కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఈ ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి సమీక్ష చేసి.. మరింత బలోపేతం అయ్యేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ విజయం సాధించింది. ఈ విజయం వెనక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ఉన్నాయని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. యూడీఎఫ్ విజయంలో సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహారించారని పేర్కొన్నారు. కేరళ సీఎం విజయన్‌పై.. రేవంత్ రెడ్డి నేరుగా విమర్శలు ఎక్కుపెట్టారని గుర్తు చేశారు. కేరళ అభివృద్ధిపై విజయన్‌ను నిలదీయడం తోపాటు లేఖలు కూడా రాశారని పేర్కొన్నారు. అదే సమయంలో తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేరళ ప్రచారంలో రేవంత్‌రెడ్డి వివరించారన్నారు. ఒక్క డైలాగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల దశను మార్చారని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కొనియాడారు. ఆయన బ్రాండ్ కేరళలో ఉపయోగపడిందన్నారు. విజయన్ టైం అయిపోయిందని రేవంత్ ముందే చెప్పారని గుర్తు చేశారు. కేరళ ఎన్నికల్లో ఆయన ప్రసంగాలు పార్టీ అభ్యర్థుల విజయాలకు దోహదపడ్డాయన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆ రాష్ట్ర ప్రజలను తన ప్రసంగాలతో ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కేరళ ప్రజలకు వివరించారన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.2001.96 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. రానున్న 3 నుంచి 4 రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశం ఉంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి.వర్షాల తీవ్రత ఎక్కు వగా ఉండే అవకాశం ఉన్నందున నల్గొండ, నిజామాబాద్ జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి. వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకో వాలి. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైనన్ని తార్పాలిన్లు (పాలీథిన్ కవర్లు) సిద్ధంగా ఉంచాలి. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేలా అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందు బాటులో ఉండాలి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి' అని అన్నారు.

# తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారన్నారు. తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ తుడిచి పెట్టుకుపోతుందన్నారు. కూకట్‌పల్లి నుంచి మైనార్టీలు భాజపాలో చేరారని.. ముస్లిం మహిళలు మోదీని పెద్దన్నగా భావిస్తున్నారన్నారు. 10న పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు.

# దళపతి విజయ్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు



**అమరావతి,మే 4 :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అధినేత, దళపతి విజయ్ గెలుపొందడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. దళపతి విజయం సాధించడంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తమిళ ప్రజలకు సేవ చేసే దిశగా విజయ్ కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే ఆ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చంద్రబాబు కోరారు. 'తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో విజయ్‌కు లభించిన అద్భుత విజయం పట్ల వారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. తమిళనాడు ప్రజలకు సేవ చేసేందుకు చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఆ రాష్ట్ర ప్రజల పురోగతి, శ్రేయస్సుకు అర్థవంతంగా తోడ్పడేందుకు విజయ్ చేస్తున్న కృషికి సంపూర్ణ విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి ఐదో వార్షికోత్సవనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన

### తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ చిట్యాల మండలంలోని మండల హెడ్ క్వార్టర్ లో





**చిట్యాల ప్రతినిధి మే 04 (పీపుల్స్ న్యూస్ ):** రేణుక ఎల్లమ్మ తల్లి ఐదో వార్షికోత్సవ కార్యక్రమం లో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ మన కుల దైవం రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు చిట్యాల గౌడ కుటుంబాలు అందరికీ ఉండాలని కోరుకుంటూ హైదరాబాదులో మూడు గౌడ హాస్టల్లు నడిపిస్తున్నామని మన గ్రామాల నుండి పేద విద్యార్థులు ఎవరైనా వస్తే వాళ్లకు సగం డబ్బులకే హాస్టల్ వసతి కల్పిస్తామని యాదగిరి లో మన గౌడనుల కొరకు మూడు కోట్లతో గౌడ సత్రాన్ని నిర్మించామని కొమురవెల్లి లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చోరువతో గౌడ సత్రం నిర్మిస్తున్నామని తెలియజేశారు గౌడ్ అన్నలకు వచ్చే ఎక్స్‌గ్రెసియా గురించి ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి తో చర్చిస్తున్నామని వారు తెలియజేశారు మన కులస్తులందరూ ఐక్యంగా ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని ఇప్పుడు బోనాల కాడికి వచ్చిన జనాన్ని బట్టి తెలుస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు గౌడ్ తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సంపత్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్ మాజీ జెడ్పీ తీసి కంకటి రాజవీర్ గౌడ్ తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు తదుక సుధాకర్ గౌడ్ బుర్ర రమేష్ గౌడ్ చిట్యాల హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతిగోపి గౌడ్ పెరుమాండ్ల తిరుపతి గౌడ్ జిల్లా నాయకులు ముత్య ల రాజబాబు గౌడ్ జిల్లానాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ గట్టు రమేష్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్ స్టేట్ జైన్ ట్ సెక్రటరీ కెక్కెరల శ్రీనివాస్ గౌడ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జెర్రీ పోతుల వెంకన్న గౌడ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గడ్డరాజుగౌడ్ జనగాం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీనివాస్ గౌడ్ ములుగుజిల్లా అధ్యక్షులు చిట్యాల సొసైటీ అధ్యక్షులు బుర్ర లక్ష్మాన్ గౌడ్ సొసైటీ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల రాజు గౌడ్ డైరెక్టర్లు ఉపసర్పంచ్‌బుర్ర వెంకటేశం గౌడ్ గౌడమాహిలమానులు గౌడ సోదరులు పాల్గొన్నారు

# బాలానగర్ డివిజన్ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలి

### -- రాజు కాలనీలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో -- వెంటనే స్పందించిన కాంగ్రెస్ నాయకత్వం



**బాలానగర్ మే 05 ( పీపుల్స్ న్యూస్):**బాలానగర్ డివిజన్‌లోని రాజు కాలనీలో తీవ్ర డ్రైనేజ్ సమస్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. కాలనీలో డ్రైనేజ్ నీరు పొంగిపొర్లుతూ దుర్వాసన వ్యాపించడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు వెంటనే స్పందించిన డివిజన్ పరిధిలోని రాజు కాలనీ లో డ్రైనేజీ అస్తవ్యస్తమై ఉప్పొంగి కాలనీ వాసులకు దుర్గంధం వ్యాపిస్తుందని కాంగ్రెస్ పార్టీ బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, ప్రజల సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారం కోరారు. ఈ విషయమై సోమవారం వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్ తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని స్పష్టంగా ఆదేశించారు. అధికారులు స్పందించి వెంటనే సిబ్బందిని రాజు కాలనీకి పంపించడంతో డ్రైనేజ్ పైప్‌లైన్‌లలో లీకేజీలను గుర్తించారు. సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించినట్లు కాంగ్రెస్ నేత ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామని, డ్రైనేజీ సమస్యల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా అధికారులు 24 గంటల్లో సమస్యను పరిష్కరించినట్లుఅ తెలిపారు.

# ఫతేనగర్ డివిజన్‌లో బీజేపీకి భారీ చేరికలు -- గౌతం నగర్ మైనార్టీ వర్గాల మద్దతు వెల్లువ




**బాలానగర్ మే 05 ( పీపుల్స్ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతం నగర్‌లో రాజకీయ పరిణామాలు వేగం గా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం గౌతం నగర్‌కు చెందిన మైనార్టీ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరడం విశేషంగా నిలిచింది. రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ చేరికల కార్యక్రమానికి బీజేపీ పార్టీ అధ్యక్షులు రామచందర్ రావు, కూకట్‌పల్లి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, మాజీ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణా గౌడ్ ఆధ్వర్యం వహించారు. నేడు వారి సమక్షంలో గౌతం నగర్‌కు చెందిన పలువురు ప్రముఖులు, కార్యకర్తలు పార్టీ కండువా కప్పుకుని బీజేపీలోకి అడుగుపెట్టారు. డివిజన్ లో ప్రధానంగా నసీరుద్దీన్ భాయ్, అన్వర్, సహా అనేక మంది స్థానికులు చేరారు. ఈ సందర్భంగా నసీరుద్దీన్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు తమను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఆ ఆకర్షణతోనే బీజేపీలో చేరాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొని, కొత్తగా చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. గౌతం నగర్‌లో ఈ భారీ చేరికలు స్థానిక రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని నింపనున్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. బీజేపీకి మైనార్టీ వర్గాల నుండి వస్తున్న మద్దతు, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి దోహదం చేయనున్నదని నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# ఇండ్ల స్థలాల కోసం పాత్రికేయులు సొసైటీ ఏర్పాటు చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ మహేందర్ జి.
### అర్హులైనవిలేకరులకు అక్రిడేషన్లు,ఇండ్లు నిర్మించి ఇవ్వాలి.
### జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ



**ములుగు జిల్లా ప్రతినిధి, మే 04 (పీపుల్స్ న్యూస్):**జిల్లాలోని పాత్రికేయులు ఇండ్ల స్థలాలను పొందడానికి జిల్లాలో హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ జి మాట్లాడుతూ జిల్లాలో హౌసింగ్ సొసైటీ లేని కారణంగానే ఇండ్ల స్థలాలను కేటాయించడం జరుగలేదని, స్థల పరిశీలన చేసి అర్హులకు ఇండ్ల స్థలాలు కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జె.జాక్ కన్వీనర్ గుర్రపు శ్రీధర్ మాట్లాడుతూ అర్హులైన విలేకరులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం తో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. జిల్లా కేంద్రంలో 2024 సంవత్సరంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేయగా నేటి వరకు భవన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని, ఇప్పటికైనా భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు జినుకల ప్రభాకర్, కో- కన్వీనర్లు పోలోజు రామ్మూర్తి, ఎనగందుల కొమురయ్య, మాట్ల సంపత్, సంగ రంజిత్, చల్లగురుగుల రాజు, లకుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఎంపిడిఓ ఎమ్మార్వో ఉపాధి హామీ ఆఫీస్ అధికారులపై చర్య తీసుకోవాలి

### సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్






**చిట్యాల ప్రతినిధి మే 04 (పీపుల్స్ న్యూస్):**టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎమ్మార్వో ఆఫీసు ఎంపీడీవో ఆఫీసు ఉపాధి హామీ ఆఫీసు ను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచంద్ర మాదిగ పార్టీ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ ఆధ్వర్యంలో ఆఫీసులను సందర్శించడం జరిగింది 9 గంటలకే ఆఫీసులు తీయాలి కానీ 10:30 అయిన ఆఫీసులు తీసిన దాకాలు కానరావడం లేదు . మండల ఉన్నంత అధికారులు సమయపాలన పాటించకుండా మండలానికి మేమే బాసులం మమ్ములు అడిగేది ఎవరు మా ఇష్టం వచ్చినప్పుడు వస్తామని రీతిలో వ్యవహరిస్తా ఉన్నారు ఎవరు కూడా సమయానికి ఆఫీసు రాకుండా నిర్లక్ష్యం చేస్తా ఉన్నారు వీరిని తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి వారిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం మండలంలో ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి ఎమ్మార్వో ఆఫీస్ ఎంపీడీవో ఆఫీసు ఈజీఎస్ ఉపాధి హామీ ఆఫీసు లో ఉన్నటువంటి అధికారులు సమయానికి వచ్చి సమస్యలను పరిష్కరించాలి కానీ ఏ ఒక్క మండల ఉన్నత అధికారి సమయానికి రావడం లేదు కనీసం వారిని అడిగే వారు లేరు ఇలా నిర్లక్ష్యం చేసిన అధికారులను చోద్యం చూస్తున్నట్లు చూడకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గారికి కోరుతున్నాం లేకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని తెలియజేస్తున్నాను

# వెంకటాపూర్ శివారులో ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడిన వెంకటాపూర్

### ఎస్సై చల్ల రాజు







**( వెంకటాపూర్ )ములుగు జిల్లా ప్రతినిధి మే 04 (పీపుల్స్ న్యూస్)** :అకాల వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి.ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలి.వెంకటాపూర్ గ్రామంలో వరి ధాన్యం ఆరబోసిన రైతులతో ఎస్ ఐ చల్ల రాజు సోమవారం రోజున పలకరించి మాట్లాడారు. పంట విధానం, ధాన్యం ఎంపిక, రైతుల కష్టాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎఐ మాట్లాడుతూ వేసవికాలం ఎండల తీవ్రతతో ఉరుములు మెరుపులు, గాలి దుమారంతో అకాలంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం ఆరబోసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలని పట్టాలు, తార్ఫలిన్ అందుబాటులో ఉంచుకోవాలని జాగ్రత్తలు సూచించారు. వర్షంలో తడిసి ధాన్యం నాణ్యత తగ్గక ముందే ధాన్యాన్ని సకాలం లో మార్కెట్లకు ఐకెపి కేంద్రాలకు తరలించుకుని ప్రభుత్వం అందించే ధరను పొందాలని కోరారు. ధాన్యం ఆరబోసే క్రమం లో రోడ్లపై అరబోయవద్దని రోడ్లపై అరబోయడం వల్ల వాహన దారులు ప్రమాదాలకు గురౌతున్నారు అన్నారు. నాణ్యమైన పంట దిగుబడి కోసం విత్తన రకాలను పెంచుకోవడం చాలా ముఖ్యమైన పద్ధతిని రైతులకు వివరించారు, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో ఆధునిక వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడి పొందాలని రైతు లాభాలు గడించాలని కోరారు. రైతులు నకిలీ విత్తనాల నుండి అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ సీజన్, విత్తన సీజన్ ప్రారంభ దశలో దళారులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టే దళారులు ఉంటారని దీని నుండి విత్తనాలు ఎవరు కొనకూడదని తెలిపారు. నమ్మకమైన డీలర్లు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ కేంద్రాల నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం గుర్తింపు పొంది, కంపిణి లేబుల్ ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విడి విత్తనాలతో ప్రమాదం ఉన్నదని అన్నారు. నకిలీ విత్తనాలకు సంబంధించిన సమాచారం స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వలను కోరారు.

# గ్రామస్తుల భాగస్వామ్యంతో బాలవికాస సహకారంతో ఆదర్శవంత గ్రామం గా నిలబడతాం




### బానోత్ ,నిర్మల వెంకన్న సర్పంచ్ గాంధీనగర్



**ములుగు జిల్లా ప్రతినిధి మే 04 ( పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామంలో 88 మంది సభ్యుల నాయకులతో ఆదర్శ గ్రామ నిర్మాణం పై గ్రామ సర్పంచ్ బానోతు, నిర్మల వెంకన్న అధ్యక్షతన మినీ గ్రామసభ ఏర్పాటు చేశారు. బాలవికాస గత 40 సంవత్సరాలుగా తెలంగాణలో కాక ఎనిమిది రాష్ట్రాల్లో పలు గ్రామాభివృద్ధి పథకాలు ప్రారంభించి వాటిని కొనసాగిస్తూ లక్షలాది మందికి లబ్దిని చేకూరుస్తుంది గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్కరితో సాధ్యం కాదని గ్రామ పౌరులందరూ గ్రామాలలో మార్పు సాధ్యమవుతుందని సూచించారు గ్రామాలలో స్థిరమైన మార్పు కొరకు నాయకులంతా కలిసి పనిచేయాలని ప్రజలను కలుపుకొని గ్రామాభివృద్ధి ని సాధించాలని ఒక్కరుగా చేయలేనిది అందరు కలిసి చేస్తే సాధ్యమవుతుంది గ్రామం ఆదర్శ గ్రామం మారాలంటే నాయకులంతా ఐక్యమత్యంతో పార్టీలకు కులమత వర్గాలకు అతీతంగా కలిసి పనిచేయాలి గ్రామం మనది బాధ్యత మనదే అనే ఉద్దేశంతో ప్రజలలో అవగాహన పెంచుతూ చైతన్యం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసంత చెప్పారని గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న అన్నారు. అలాగే బాలవికాస సమస్త మా గ్రామాన్ని దత్తత తీసుకున్నందుకు మాకు సంతోషంగా ఉందని మా గ్రామంలోని ప్రతి వీధిలో నుండి ఈ పథకంలో భాగస్వాములు అయ్యే విధంగా చూసుకుంటా మని తెలిపారు గ్రామ పంచాయతీ నుండి పూర్తి సహకారం అందజేస్తా మని గ్రామ సభకు ప్రతి కుటుంబం కనీసం ఒక్కరైనా హాజరు కావడా నికి ప్రయత్నం చేస్తామని ప్రజలందరినీ కలుపుకొని మార్పు దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. అందరం కలిసి ఊరు కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బాలవికాస ప్రతినిధులు వసంత, మరియు రాజ్ కుమార్ లకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో, ఉపసర్పంచ్ వల్లపు, మహేష్, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, రామావత్ సంధ్య బిక్షపతి అన్ని పార్టీల నాయకులు, గ్రామ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, సంస్థ ప్రతినిధులు కుర్చపెల్లి వినయ్ కుమార్, పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరివేసుకుని జేసీబీ డ్రైవర్ ఆత్మహత్య



**బాలానగర్ మే 05 ( పీపుల్స్ న్యూస్):** సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య కొనసాగుతున్న కుటుంబ కలహాలు ఒక వ్యక్తి ప్రాణాలు తీసిన దుర్ఘటనగా విషాదం నెలకొంది. బాలానగర్ సీఐ టి. నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం కర్నూల్ జిల్లా గగలపల్లి గ్రామానికి చెందిన ఎన్. అశోక్ గౌడ్ (34) వృత్తిరీత్యా జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జీవనోపాధి కోసం సుమారు నెల రోజుల క్రితం కుటుంబంతో కలిసి ఫిరోజ్ గూడకు వలస వచ్చాడు. అతనికి భార్యతో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఈమేరకు ఇటీవల ఇరువురి మధ్య కాలంలో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ కుటుంబ కలహాల వల్ల అశోక్ గౌడ్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు స్థానికంగా సమాచారం. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని తరలించారు. అనంతరం పోస్టుమార్టం అనంతరం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కుటుంబ కలహాలు ఎంతటి ప్రమాదానికి దారితీస్తాయో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. కుటుంబ సభ్యులు సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం అత్యంత అవసని సూచించారు.

# టైలరింగ్ , బ్యూటిషన్ కోర్సులు పూర్తయిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేత













**హైదరాబాద్, మే 4 (పీపుల్స్ న్యూస్) :** హైదరాబాద్ కుషాయిగూడ లోని రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో జరిగిన టైలరింగ్ , బ్యూటిషన్ కోర్సులు పూర్తయిన సందర్భంగా మహిళలకు సర్టిఫికెట్లను రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి అందజేశారు.

# నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌ను తక్షణమే బదిలీ చేయాలి

**సామాజిక కార్యకర్త ఆకుల సతీష్.**






**కుత్బుల్లాపూర్, మే 4 (పీపుల్స్ న్యూస్) :** నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌ను తక్షణమే బదిలీ చేసి, విజిలెన్స్ రిపోర్ట్‌ను వెంటనే విడుదల చేయాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజావాణిలో ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీపై గత రెండు సంవత్సరాలుగా అవకతవకలు, ఆర్థిక దుర్వినియోగం, అధికార దుర్వినియోగంపై ఆరోపణలు ఉన్నాయని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తెలిపారు. ఈ అంశాలపై ఇప్పటికే ప్రజలు నిరసనలు చేపట్టగా, జీహెచ్‌ఎంసీ లో విలీనానికి ముందు అర్ధరాత్రి వరకు బిల్లుల నమోదు, చెల్లింపులపై విజిలెన్స్‌కు ఫిర్యాదులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత నాలుగు నెలలుగా విచారణ కొనసాగుతు న్నప్పటికీ నివేదిక విడుదల కాకపోవడం ఆందోళనకరమన్నారు. నిజాంపేట్ సర్కిల్‌లో చెత్త నిర్వహణలో అవకతవకలు, అక్రమ నిర్మాణాలు, పార్కులు మరియు ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ఇంజినీరింగ్ పనుల్లో లోపాలు, ఆస్తి పన్ను లోపాలు, పరిపాలన బలహీనత వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. డంపింగ్ యార్డ్ కాంట్రాక్ట్‌పై విచారణ కొనసాగుతున్నప్పటికీ సుమారు ?3 కోట్ల చెల్లింపులు జరగడం అనుమానాస్పదమన్నారు. అలాగే 2025 నవంబర్ 27 నుండి డిసెంబర్ 2 వరకు అర్ధరాత్రి వరకు కార్యాలయ కార్యకలాపాలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ కమిషనర్‌ను తక్షణమే బదిలీ చేయాలని, విజిలెన్స్ రిపోర్ట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకుని, ఆర్థిక, ఇంజినీరింగ్ పనులపై సమగ్ర ఆడిట్ చేయాలన్నారు. అక్రమ నిర్మాణాలు, చెల్లింపులను నిలిపివేయాలని, ప్రజా ప్రయోజనం దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో పాండు, కృష్ణారెడ్డి, సింహపురి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి బస్ డిపోలో ఎర్ర జెండా ఎగిరింది -- ఆర్టీసీ కార్మికుల గర్జన

**-- "కార్మిక హక్కుల కోసం ఐక్యతే మార్గం"**
**-- ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి**



**బాలానగర్ మే 05 ( పీపుల్స్ న్యూస్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి బస్ డిపో సోమవారం కార్మికుల ఐక్యతకు ప్రతీకగా మారింది. మే డే సందర్భాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ కార్మికులు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) జెండాను ఘనంగా ఆవిష్కరించారు. కార్మిక హక్కుల కోసం పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీవితాలతో ఆటలాడ కూడదని తీవ్రంగా హెచ్చరించారు. కాంట్రాక్ట్ విధానాల పేరుతో ఆర్టీసీ సంస్థలను బలహీనపరచే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాల ని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ "8 గంటల పని హక్కు కోసం పుట్టిన ఎర్ర జెండాను ఎప్పటికీ తగ్గని వ్వమని, 2, 14, 16 గంటల పని విధానాలను కార్మిక లోకం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర నాయకులు ప్రకాష్, కార్మిక నాయకుడు పి. శ్రీను సహా అనేక మంది ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందాలి.....

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**
**మానవ సేవే మాధవ సేవ ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందాలి**
**డాక్టర్లు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి**



**ఖమ్మం/మే04/(పీపుల్స్ న్యూస్):** సోమవారం జిల్లా కలెక్టర్ ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు కలెక్టరేట్ లో కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, సభ్యత్వ నమోదు విస్తృతం చేయాలని, మానవ సేవే మాధవ సేవ అన్న భావనతో రెడ్ క్రాస్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లాలో రెడ్ క్రాస్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం సమన్వయం కోసం జిల్లా స్థాయి నోడల్ అధికారిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ వైద్యులు, ప్రైవేట్ డాక్టర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున సభ్యత్వం పొందాలని కలెక్టర్ ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. జిల్లాలోని శాఖల వారీగా సభ్యత్వ లక్ష్యాలను నిర్దేశించారు. సుమారు 15 ప్రధాన శాఖలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. సభ్యత్వం పొందదలచిన వారు మరిన్ని వివరాల కోసం 9885581603, 9440003535, 9908153033 నంబర్ల నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో డాక్టర్ వి. చంద్రమోహన్, కె. నర్సయ్య, జనార్ధన్ రావు, హరి, కెఎస్ఎన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సి.పి.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# రోడా మేస్త్రి నగర్‌లో అక్రమ్ భాయ్ జన్మదిన వేడుకలు.







**కుత్బుల్లాపూర్ : మే 4 (పీపుల్స్ న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రోడా మేస్త్రి నగర్‌లో స్థానిక ప్రముఖ సామాజిక కార్యకర్త, మంచి పేరు ప్రతిష్టలు పొందిన నాయకుడు అక్రమ్ భాయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహమ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అక్రమ్ భాయ్ సోదరులు, స్నేహితులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అలాగే బాణాసంచా కాల్చి వేడుకలను మరింత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం స్నేహభావం, ఐక్యతను ప్రతిబింబిస్తూ స్థానికుల్లో ఆనందోత్సాహాలను నింపింది. అక్రమ్ భాయ్ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇబ్రహీం సయ్యద్ అబ్బుబకర్ హుస్సేన్, సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్, సయ్యద్ సద్దాం (అడ్వకేట్), సయ్యద్ హైదర్, సయ్యద్ అర్షద్, నదీమ్ ఖాన్, అజహర్ ,సయ్యద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ వేధింపుల అడ్డుకట్టకు 'డిజిటల్ హుందాతనం' అవసరం:

**డిజి, ఉమెన్ సేఫ్టీవింగ్ చారు సిన్హా**





**హైదరాబాద్ ,క్రైమ్ బ్యూరో,మే 4 (పీపుల్స్ న్యూస్) :** డిజిటల్ మాధ్యమాల్లో మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యంగా తెలంగాణ మహిళా భద్రతా విభాగం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'స్టాండ్ విత్ హర్' ప్రచారంలో భాగంగా సోమవారం లక్డీకాపూల్‌లోని డిజి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో "డిజిటల్ హుందాతనం – గౌరవం " అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భద్రతా విభాగం డిజి చారు సిన్హా మాట్లాడుతూ అంతర్జాల వినియోగంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ముఖ్యంగా ఎదుటివారి ఏకాంతాన్ని, అంగీకారాన్ని గౌరవించడమే డిజిటల్ హుందాతనమని పేర్కొన్నారు. డిజిటల్ వేదికలపై మనం చేసే పోస్టులు లేదా సమాచార మార్పిడి ఇతరుల మనోభావాలను ఎలా దెబ్బతీస్తాయో అర్థం చేసుకోవడమే డిజిటల్ సానుభూతి అని ఆమె వివరించారు. సైబర్ స్టాకింగ్, ట్రోలింగ్, బల్లీయింగ్, డాక్సింగ్ వంటి వేధింపుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను దుర్వినియోగం చేయకుండా సానుకూల వాతావరణాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ వేధింపులపై మౌనంగా ఉండటం నేరస్తులను మరింత ప్రోత్సహించినట్లేనని, బాధితులకు మద్దతుగా నిలిచి వేధింపులను అడ్డుకోవడంలో సమిష్టి బాధ్యత అవసరమని ఆమె స్పష్టం చేశారు. వేధింపులకు గురైతే వెనుకాడకుండా సైబర్ క్రైమ్ పోర్టల్స్ లేదా పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లకు ఫిర్యాదు చేయాలని, బాధితులకు అండగా ఉండేందుకు చట్టపరమైన నిబంధనలు అందుబాటులో ఉన్నాయని డిజి భరోసా ఇచ్చారు. సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, సైబర్ భద్రత , చట్టపరమైన అంశాలపై విద్యార్థులు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానమిచ్చారు. యువతలో డిజిటల్ భద్రత పట్ల అవగాహన పెంచేందుకు తమ విభాగం నిరంతరం కృషి చేస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా కార్యక్రమం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి

**సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్**



**సికింద్రాబాద్,మే 4 (పీపుల్స్ న్యూస్) :** ఓటరు జాబితా సవరణ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పై సోమవారం జీ. హెచ్. ఎం. సీ . అధికారులతో సీతాఫలమండీ క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ ఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ సుధీర్ సింగ్, అధికారులు సాయి బాబా, మల్లికార్జున ల తో పాటి బీ. ఎల్. ఓ లు, మాజీ కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజల్లో అపోహలను తొలగించాలని, అర్హులందరి పేర్ల ను ఓటర్ల జాబితాల్లో చేర్చాలని అధికారులను కోరారు. బీ. ఎల్. ఓ. ల కు కల్పించాల్సిన సదుపాయాలు, చెల్లించాల్సిన బకాయి ల పై ఉనతాధికారులకు నివేదించాలని సూచించారు. ఈ సమావేశానికి మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీత, లింగని ప్రసన్న లక్ష్మి, కంది శైలజ, అలకుంట హరి, సమన్వయకర్త రాజా సుందర్, పరిశీలకుడు రాజేందర్, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం



**విశాఖపట్నం, మే 4:** ప్రధాని మోదీ నాయ కత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలి తాలే స్పష్టమైన నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ. 'వికసిత్ భారత్' లక్ష్యంతో దేశం ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, నితిన్ నబిన్ నాయ కత్వంపై ప్రజలకు గట్టి నమ్మకం ఉందని వెల్లడించారు. బీజేపీ విజయానికి కృషి చేసిన ప్రతీ నాయకుడు, కార్యకర్తకు హృద యపూర్వక అభినందనలు తెలియజేశారు.అస్సాం, పుదుచ్చే రి, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి స్పష్ట మైన మెజారిటీ లభించిందని.. తమిళనాడులో హంగ్ ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉందని మాధవ్ అన్నారు. తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో కూడా బీజేపీ ఓటు శాతంలో గణనీయమైన పెరుగుదల నమోదు అయ్యిందన్నారు. అభివృద్ధి, జాతీయ భద్రత, పారదర్శక పాలనకు ప్రజలు పూర్తి మద్దతు ఇచ్చారన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, డిజిటల్ పురోగతికి దేశవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయన్నారు. యువత, మహిళలు, రైతులు, మధ్య తరగతి మద్దతే విజయానికి కీలకంగా మారిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి.. నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామన్నారు. దేశాభివృద్ధి కోసం అందరూ ఏకమై ముందుకు రావాలని మాధవ్ పిలుపునిచ్చారు.

# తీరు మార్చుకోకపోతే వైసీపీకి గుండు సున్నా ఖాయం




**నెల్లూరు, మే 4:** ప్రజలకు ఇచ్చిన హామీలన్నిం టినీ కూటమి ప్రభుత్వం మంత్రి నారాయణ మరోసారి స్పష్టం చేశారు. (సోమవారం) ఉదయం దస్తగిరి నగర్‌లో రూ.1.43 కోట్లతో చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లా డుతూ.. సిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంపై గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపి వెళ్లిందని... పరిశ్రమలు వెళ్లిపోయాయని.. రియల్ ఎస్టేట్ బూమ్ పడిపోయిందని విమర్శించారు.అప్పులు తీరుస్తూ అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సీఎం చంద్రబాబు అనుభవంతో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని తెలిపారు. యువనేత లోకేశ్ పరిశ్రమల స్థాపనకి కృషి చేస్తున్నారన్నారు. ఈ ఏడాది దేశంలో వచ్చిన పరిశ్రమల్లో 25 శాతం ఏపీకి వచ్చాయని తెలిపారు. పరిశ్రమలు వస్తే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుందని చెప్పుకొచ్చారు. 'మహానాడు ఎక్కడ పెట్టాలో చెప్పటానికి వైసీపీ నేతలు ఎవరు? మా పార్టీ అధినేత, కమిటీ నిర్ణయిస్తారు' అని అన్నారు. వైసీపీ తీరు మార్చుకోకపోతే, ఆ పదకొండు సీట్లు కూడా ఈసారి రావని.. జనం గుండు సున్నా పెడతారంటూ మంత్రి నారాయణ హెచ్చరించారు.

# ఎన్డీయే ఆధిక్యం ఏపీలో బీజేపీ నేతల సంబరాలు



**విజయవాడ, మే 4:** దేశ వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. పశ్చిమబెంగాల్, అస్సాంలో ఎన్డీఏ అభ్యర్థులు ఆధిక్యంలో దూసుకెళ్తున్నారు. దీంతో ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు స్వీట్స్ పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో చారిత్రక ఫలితాలు వచ్చాయన్నారు. అస్సాంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని వెల్లడించారు. వెస్ట్ బెంగాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చారని తెలిపారు. ఆటవిక పాలనకు చెక్ పెట్టి బెంగాల్ ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. తమిళనాడులో రెండో స్థానంలో ఎన్డీయే కూటమి ఉందని.. కేరళలో కూడా స్పష్టమైన ఓట్ షేర్ బీజేపీకి వచ్చిందని మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో ఎన్నికలు జరిగిన ప్రతిసారి కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీలు బీజేపీని ఓడించాలని చేతులు కలిపాయని విమర్శించారు. కేరళంలో మాత్రం కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు వేరుగా పోటీ చేస్తున్నాయన్నారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్.. సబ్ కా ప్రయాస్' పేరుతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. పశ్చిమ, తూర్పు, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీకి ప్రజలు పట్టం కడుతున్నారని తెలిపారు. దిశగా బీజేపీ అడుగులు వేసిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## 'గ్రాండ్ సెవెన్ హిల్స్' హోటల్ ను

# వదిలేసిన హైడ్రా

## గ్రాండ్ హోటల్ వెనక ఉన్న గాడ్ ఫాదర్ ఎవరు..

**కుత్బుల్లాపూర్ : మే 4 (పీపుల్స్ న్యూస్)**



ఒకప్పుడు హైడ్రా అధికారుల పనితీరు ను ప్రశంసించిన ప్రజలు నేడు అదే హైడ్రా అధికారులను అనుమానించే పరిస్థితికి వచ్చింది. కేవలం పేద ప్రజలపై హైడ్రా ప్రతాపం చూపుతోందని, పెద్దల ఆక్రమణల జోలికి వెళ్లడం లేదని జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు సమర్థించే దిశగా మాట్లాడుకుంటున్నారు. తాజాగా శేర్లింగంపల్లి మండలం మక్తా మెహబూబ్‌పేట్ గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ వ్యవహారం మరోసారి వెలుగులోకి వచ్చింది. సర్వే నంబర్ 44లో ఉన్న సుమారు 68 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని రక్షించేందుకు హైడ్రా కమిషనర్ ఆదేశాల మేరకు ఇటీవల అధికారులు భారీ స్థాయిలో ఫెన్సింగ్ పనులు చేపట్టారు. ఖాళీ స్థలం ఎలాంటి కబ్జాకు గురికానప్పటికీ అధికారులు స్పందించే దాని చుట్టూ ఫ్రెండ్షిప్ వేశారు. అయితే అదే ప్రభుత్వ భూమిని చుట్టుముట్టేలా కంచె ఏర్పాటు చేసినప్పటికీ, హోటల్ నిర్మాణాన్ని తాకకుండా వదిలేయడం వెనుక కారణాలేమిటన్నది ప్రజల్లో అనుమానాలను రేకెత్తిస్తోంది. ఈ హోటల్ వెనుక కొందరు పెద్దమనుషుల మద్దతు ఉందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.




భూభాగంలో నిర్మాణం పొందిన 'గ్రాండ్ సెవెన్ హిల్స్' హోటల్ పై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.చిన్న చిన్న ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకున్న అధికారులు, ఈ భారీ నిర్మాణంపై మాత్రం స్పందించకపోవడం పలు ప్రశ్నలకు దారితీస్తోంది.

మరికొంతమందిని వదిలేయడం సరికాదని వారు అంటున్నారు. హైడ్రా అధికారుల చర్యలపై పారదర్శకత అవసరమని, ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక ఈ వివాదంపై హైడ్రా అధికారులు ఎలా స్పందిస్తారు, 'గ్రాండ్ సెవెన్ హిల్స్' హోటల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటారా అన్నది ఆసక్తికరంగా మారింది. వేల ఎకరాలను కబ్జా రాయుళ్ల నుండి కాపాడినామని చెప్పుకుంటున్న హైడ్రా అధికారులు ఇక్కడ ప్రభుత్వ స్థలంలో నిర్మించిన గ్రాండ్ సెవెన్ హిల్స్ హోటల్ పై





ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో సమానత్వం పాటించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కొంతమంది ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటూ, ఎందుకు చర్యలు తీసుకోలేదో.. స్పష్టంగా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం చరిత్రాత్మకం



**విజయవాడ, మే 4:** పలు రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించడంతో విజయవాడలో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలకు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్వీట్లు తినిపించి విజయోత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకోగా.. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం చరిత్రాత్మకమన్నారు. అక్కడ కమ్యూనిస్టుల పాలనలో బీజేపీ నేతలపై దాడులు జరిగాయని విమర్శించారు.2011లో ఒక్క ఎమ్మెల్యే లేకపోయినా.. 2021లో 70 స్థానాల్లో బీజేపీ విజయం సాధించినందని కేంద్ర మంత్రి గుర్తుచేశారు. ఇప్పుడు దాదాపు రెండు వందల స్థానాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ.. అరాచకాలు, విధ్వంసకర ధోరణికి పాల్పడ్డారని, దేశ హితానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. బంగ్లాదేశ్ చొరబాటు దారుల వల్లే మమత గెలుస్తూ వచ్చారని అన్నారు. కేంద్రం నుంచి వచ్చే పథకాలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కేవలం సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి, రాష్ట్ర ప్రయోజనాల కన్నా తన స్వార్థం చూసుకున్నారని మండిపడ్డారు.పోలింగ్ రోజు కూడా అనేక దాడులు చేయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని కేంద్ర మంత్రి తెలిపారు. వీటని అధిగమించి అక్కడి ప్రజల మమతా ప్రభుత్వం కుట్రలు తిప్పి కొట్టారన్నారు. బీజేపీపై నమ్మకంతో దాదాపు 200 స్థానాల్లో విజయం నమ్మకంతో దాదాపు 200 స్థానాల్లో విజయం కట్టబెట్టారన్నారు. పశ్చిమ బెంగాల్‌లో చొరబాట్లను మమతా ప్రోత్సహించడం వల్లే గెలిచారంటూ తాము చెప్పిన మాటలే ఇప్పుడు నిజమని తేలాయన్నారు. బీజేపీ అక్కడ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూనే ఉందన్నారు. భారతీయ జన సంఘ్.. భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సొంత రాష్ట్రం వెస్ట్ బెంగాల్‌లో బీజేపీ జెండా రెపరెపలాటడటం ఆనందంగా ఉందన్నారు. దేశంలో ప్రజలకు ఒకే చట్టం, ఒకే జాతీయ పతాకం ఉండాలని 1951లో ఇదే వెస్ట్ బెంగాల్‌లో ఆయన ఉద్యమం చేశారని గుర్తుచేశారు.పార్టీ ఆవిర్భావం, శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సమయంలో వెస్ట్ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో పశ్చిమ బెంగాల్ అభివృద్ధిలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు. కేరళంలో బీజేపీ రెండు స్థానాలతో అసెంబ్లీలోకి అడుగు పెట్టిందన్నారు. తమిళనాడులో స్టాలిన్ పార్టీ కూడా ఓటమి చెందిందన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ వల్ల అన్యాయం జరుగుతుందని ప్రచారం చేసిన వారిని ప్రజలే ఓడించారన్నారు. బీజేపీకి విజయాన్ని అందించిన మోదీ, అమిత్ షా, ఇతర నేతలు, కార్యకర్తలకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్: లోకేష్ సమక్షంలో శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్‌తో కీలక ఒప్పందం!



**ఉండవల్లి:** ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు సన్న బియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మెనూలో మార్పులతో ఎక్కువమంది భోజనం చేస్తున్నారు. భోజనం మరింత రుచి, శుచిగా వడ్డించేలా విద్య, ఐటీ శాఖల మంత్రిగా నారా లోకేష్ ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు అదనపు పోషకాహారం అందించే నిమిత్తం శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సహకారంతో ప్రస్తుతం అమలులో ఉన్న రాగిజావ పంపిణీ కార్యక్రమం మరో మూడేళ్లు కొనసాగింపునకు ప్రజాప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.మరో మూడేళ్లు..ఈ మేరకు మంత్రి నారా లోకేష్ సమక్షంలో 2026-29 కాలానికి విద్యార్థులకు రాగి-జావ పంపిణీ కార్యక్రమం కొనసాగించేందుకు శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్‌తో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సహకారంతో రాగిజావ పంపిణీ కార్యక్రమం మార్చి 2023లో ప్రారంభం కాగా.. ఈ ఏడాది ఏప్రిల్ తో కాలపరిమితి ముగిసింది. దీంతో పొడిగింపునకు విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. పోషకాహార విలువలు..ప్రస్తుతం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో జోనల్ వారీగా విద్యార్థులకు మెనూ అమలుచేస్తున్నారు. ఈ మెనూలో ఫోర్టిఫైడ్ ఫైన్ రైస్, వారానికి 5 సార్లు గుడ్డు, వారానికి మూడు సార్లు చిక్కీ, అలాగే పోషకాహార పదార్థాలుగా చిక్కీలేని రోజుల్లో రాగిజావను వారానికి మూడు సార్లు అందిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంపై ప్రభుత్వం ఏడాదికి సుమారు 1,850 కోట్లు ఖర్చుచేస్తోంది. తద్వారా విద్యార్థుల ఎన్‌రోల మెంట్, అటెండెన్స్, డ్రాప్ అవుట్స్ నివారణ, పోషకస్థాయిలు మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుంది.సాయి ట్రస్ట్ ఉచితంగానే. .విద్యార్థులకు హెల్త్ సప్లిమెంట్‌గా రాగిజావను పంపిణీ చేస్తున్నారు. 10 గ్రాముల రాగి పిండి, 10 గ్రాముల బెల్లం పొడిని 150 మిల్లీలీటర్ల వేడినీటిలో కలిపి విద్యార్థులకు అందించడం జరుగుతోంది. తద్వారా కాల్షియం, ఐరన్‌తో సమృద్ధిగా ఉండి పోషకాహారాన్ని మెరుగుపరుస్తుంది. రాగిపిండి, బెల్లంపొడిని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఉచితంగా అందిస్తుంది. ట్రస్ట్ ద్వారా జిల్లా కేంద్రాల వరకు సరఫరా చేస్తారు. అక్కడి నుంచి పౌరసరఫరాల శాఖ ద్వారా పాఠశాలలకు పంపిణీ చేస్తారు. ఇందు కోసం మూడేళ్లలో రూ.80 కోట్ల వరకు వెచ్చించనున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే రత్నాకర్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అడ్మిన్ కోఆర్డినేటర్ ఎస్.జి చలం, శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం అధ్యక్షులు ఆర్.లక్ష్మణరావుతో పాటు మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, అడిషనల్ డైరెక్టర్ ఆర్.ఎస్ గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడులో విజయ్ గెలుపుపై వైఎస్ జగన్ ట్వీట్



**అమరావతి, మే 5:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ టీవీకే పార్టీ దుమ్మురేపింది.. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. 100కుపైగా స్థానాల్లో టీవీకే అభ్యర్థులు దూసుకెళుతున్నారు. మూవీస్ టు రాజకీయాల్లో కూడా సూపర్ హిట్ అయ్యారు. విజయ్‌కు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తమిళనాడులో టీవీకే పార్టీ గెలుపుపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్పందించారు విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏపీ మంత్రి లోకేష్ కూడా విజయ్ పార్టీ గెలుపుపై ట్వీట్ చేశారు.'నా ప్రియమైన సోదరుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగి అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించడం అద్భుతం. ప్రజా సేవ చేసేందుకు సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా.. మీకు అవసరమైన బలం, విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను.. దేవుడు మీకు తోడుగా ఉంటారు' అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. అలాగే పశ్చిమ బెంగాల్‌లో విజయం సాధించిన బీజేపీకి శుభాకాంక్షలు.. అదే సందర్భంలో దీదీకి నా సానుభూతిని ప్రకటిస్తున్నానన్నారు జగన్..తమిళనాడు ఎన్నికల బరిలో దిగి విజయం సాధించిన విజయ్‌కు అభినందనలు తెలిపారు మంత్రి నారా లోకేష్. తమినళాడులో ఎన్నికల ఫలితాలు అక్కడి ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయన్నారు. తమిళనాడు రాజకీయ ముఖచిత్రంలో ఓ కొత్త కోణంగా అభివర్ణించారు. విజయ్ ప్రజా జీవితంలోకి అడుగు పెట్టబోతున్నందుకు శుభాకాంక్షలు. 'బాధ్యత, నిబద్ధతతో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా అడుగులు వేయనున్న విజయ్‌కు శుభాభినందనలు' అంటూ మంత్రి

# కేరళలో కాంగ్రెస్ సీఎం ఎవరు? శశిథరూర్ సమాధానం ఇదే!



**కేరళ :** అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓటర్లు మార్పు కోరుతూ నిర్ణయాత్మకంగా ఓటు వేశాంని, కాంగ్రెస్ నేతృత్వంలోని యూనైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్?) స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.పాలక కూటమికి చెందిన కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలకు వ్యక్తిగతంగా ఎంత ప్రజాదరణ ఉన్నప్పటికీ, ప్రజలు మాత్రం మార్పు కోసం ఓటు వేశారని శశిథరూర్ అభిప్రాయపడ్డారు. ఎందుకంటే అధికార ఎల్?డీఎఫ్?కు ఓటు వేయడం అంటే కేవలం దుష్పరిపాలన కొనసాగించడమే అవుతుందని ప్రజలు గుర్తించారని, అందుకే వారికి వ్యతిరేకంగా ఓటు వేశారని అన్నారు. ఇది ఓటర్ల పరిపక్వతకు ఒక అద్భుత సంకేతమని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు తాము ఆశించిన దానికంటే మెరుగ్గా ఉన్నాయని, అందుకు తగిన కారణాలు ఉన్నాయని అన్నారు. కేరళలో తాము స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఓట్ల లెక్కింపు ప్రారంభమైన మొదటి రెండు గంటల్లోనే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి భారీ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. యూడీఎఫ్? 90కి పైగా స్థానాల్లో, సీపీఐ(ఎం) నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) 50 కంటే తక్కువ స్థానాల్లో, బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ సుమారు 5 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్నట్లు నివేదికలు వెల్లడించారు.

కాంగ్రెస్ సీఎం ఎవరు?ఈ నేపథ్యంలో కేరళ తదుపరి ముఖ్యమంత్రి ఎవరు అవుతారని విలేకరులు అడగగా, శశిథరూర్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు."చూడండి నిజాయితీగా చెప్పాలంటే నాకు దీనిపై ఎలాంటి అవగాహన లేదు. ఎందుకంటే మా పార్టీలో పద్ధతి ఎలా ఉంటుందంటే, విజయం సాధించిన ఎమ్మెల్యేలతో పార్టీ అధ్యక్షుడి ప్రతినిధి ఒకరు సంప్రదింపులు జరుపుతారు. ఆ తర్వాత పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుంది. మా పార్టీలో అపారమైన ప్రతిభావంతులు చాలా మంది ఉండడం నిజంగా ఒక మంచి సంకేతం"- శశిథరూర్, కాంగ్రెస్ సీనిర్ నేత, లోక్‌సభ సభ్యుడుప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల ని యూడీఎఫ్ ఆశిస్తున్నప్పటికీ, అది మాత్రమే సరిపోదని, భారీ మెజారిటీతో చారిత్రక విజయం సాధించడమే ముఖ్యమని శశిథరూర్? అభిప్రాయపడ్డారు. "మేం ఇప్పుడు 99 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాం. ఈ అద్భుతమైన ఫలితాన్ని అధికారికంగా ధ్రువీకరించడం కోసం పార్టీ ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇది చాలా కాలంగా జరగలేదని నేను చెప్పాలి. అద్భుతమైన ఫలితం కోసం మేము నిజంగా ఎదురుచూస్తున్నాం. ఇంకా ఓట్ల లెక్కింపు దశలు సగం కూడా పూర్తి కాలేదని మాకు తెలుసు. కనుక స్పష్టమైన ఫలితాలు రావడానికి సమయం పడుతుంది. అవును సంఖ్యలే స్పష్టమైన సంకేతాలుగా ఉంటాయి" అని శశిథరూర్ పేర్కొన్నారు.ట్రెండ్ ఎలా ఉందంటేఎన్నికల కమిషన్ గణాంకాల ప్రకారం, ప్రస్తుతం కాంగ్రెస్? 50 స్థానాల్లో, సీపీఐ(ఎం) 31 స్థానాల్లో, ఐయూఎంఎల్ 17 స్థానాల్లో, సీపీఐ 13 స్థానాల్లో, కేరళ కాంగ్రెస్ (ఎం) 4 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. మరోవైపు బీజేపీ, కేరళ కాంగ్రెస్ (కేఈసీ), రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్?ఎస్?పీ) చెరో 3 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. దీనితో యూడీఎఫ్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆ కూటమి శ్రేణులు ఆశిస్తున్నాయి.రేసులో ఆ ముగ్గురు?కాగా, యూడీఎఫ్ కూటమి గెలిస్తే ముఖ్యమంత్రి అయ్యేందుకు తమ పార్టీలో చాలా మంది అర్హులు ఉన్నారని, అయితే ఆ పదవికి కేవలం ముగ్గురి పేర్లను మాత్రమే పరిశీలిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేతే పీజే కురియన్ శనివారం అన్నారు. కానీ ఆ ముగ్గురి పేర్లను మాత్రం ఆయన వెల్లడించలేదు. అయితే పార్టీ అధిష్ఠానం ఎవరి పేరు సూచిస్తే, వారినే తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# 'బ్లడీ హెల్.. ఇవేం రిజల్ట్స్': ఐదు రాష్ట్రాల కౌంటింగ్ ట్రెండ్స్‌పై సీఎం ఒమర్ అబ్దుల్లా సెన్సేషనల్ పోస్ట్



**బెంగాల్:** దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల నుంచి వస్తున్న ట్రెండ్స్ రాజకీయ పండితులను సైతం ముక్కున వేలేసుకునేలా చేస్తున్నాయి. ఈ అనూహ్య ఫలితాలపై జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విపరీతైన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ.. షాకింగ్ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఇది కాస్తా సోషల్ మీడియా తెగ వైరల్ అవుతోంది. ఆపూర్తి ప్రకంపనలు..సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఫలితాల సరళిని గమనించిన ఒమర్ అబ్దుల్లా.. తన ఎక్స్ ఖాతా వేదికగా "బ్లడీ హెల్" అంటూ ఒక పోస్ట్ పెట్టారు. దీనికి షాక్ అయ్యే ఎమోజీలను కూడా జోడించారు. సాధారణంగా ఏదైనా ఊహాతీత విషయం జరిగినప్పుడు వాడే ఈ బ్రిటిష్ ఇంగ్లీష్ పదాన్ని ఆయన ప్రయోగించడం గమనార్హం కాగా.. క్షణాల్లోనే ఇది నెట్టింట వైరల్ అయింది. కేవలం రెండే రెండు పదాలతో ఆయన దేశ రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న ఉత్కంఠకు అద్దం పట్టారు.బెంగాల్‌లో కమలం.. తమిళనాట విజయ్ ప్రభంజనం!మధ్యాహ్నం 12 గంటల సమయానికి వెలువడిన గణాంకాలే.. ఒమర్ అబ్దుల్లా ఆశ్చర్యానికి కారణంగా తెలుస్తోంది. ముఖ్యంగా ఎప్పటికీ పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించలేదని అంతా భావించగా.. 199 స్థానాల్లో ఆధిక్యంలో దూసుకెళ్తూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ముఖ్యంగా 15 ఏళ్లుగా ప్రభుత్వాన్ని నడుపుతున్న మమతా బెనర్జీ కోట కూలిపోవడం దేశ రాజకీయాల్లోనే అతిపెద్ద మలుపుగా కనిపిస్తోంది. అలాగే తమిళనాడు ఫలితాలు కూడా ఒమర్ అబ్దుల్లాలాగే అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన నటుడు విజయ్ టీవీకే పార్టీ 107 స్థానాల్లో ముందంజలో ఉంది.

# వెస్ట్ బెంగాల్ సీఎం రేసులో బీజేపీ దిగ్గజాలు



**కోల్‌కతా, మే 4:** 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చరిత్రాత్మక విజయం దిశగా దూసుకుపోతున్న తరుణంలో, తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా సమాచారం ప్రకారం, ముఖ్యమంత్రి పీఠం కోసం బీజేపీలో ప్రధానంగా ఇద్దరు నేతల పేర్లు వినిపిస్తున్నాయి ఒకరు.. సువేందు అధికారి మరొకరు దిలీప్ ఘోష్.సువేందు అకారి: బీజేపీ అమ్ములపొదిలో పదునైన అస్త్రం ప్రస్తుత ప్రతిపక్ష నేత సువేందు అధికారి ముఖ్యమంత్రి పదవికి రేసులో మొదటి వరుసలో ఉన్నారు. మమతా బెనర్జీని ఆమె సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లో సవాలు చేసి, గట్టి పోటీని ఇచ్చారు. నందిగ్రామ్‌లో గతంలో మమతను ఓడించడం, రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలపై పట్టు, దూకుడుగా ఉండే రాజకీయ శైలి ఆయనకు కలిసొచ్చే అంశాలు. ఎన్నికల ప్రచారంలో హిందూ ఓట్ల ఏకీకరణలో ఆయన కీలక పాత్ర పోషించారు.దిలీప్ ఘోష్: అట్టడుగు స్థాయి నేతబీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత దిలీప్ ఘోష్ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిత్వానికి బలమైన పోటీదారుగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఆయన ఖరగ్‌పూర్ సదర్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆర్‌ఎస్ఎస్ మూలాలు ఉండటం, రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసిన అనుభవం ఆయనకు అండగా ఉన్నాయి. 'సన్ ఆఫ్ ది సాయిల్' (స్థానిక నేత)గా ప్రజల్లో ఆయనకున్న గుర్తింపు బీజేపీ అధిష్ఠానాన్ని ఆలోచింపజేస్తోంది.మరికొందరు అభ్యర్థులుఈ ఇద్దరితో పాటు మరికొందరు సీనియర్ నేతల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా, అధిష్ఠానం ఎవరైనా ఊహించని తెరపైకి తెచ్చే అవకాశం కూడా లేకపోలేదు.

# బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ వేళ పవర్ కట్- సీసీటీవీ కెమెరాలు ఆఫ్



బంగాల్ : బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ వేళ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బీజేపీపై కీలక ఆరోపణలు చేశారు. అనేక ప్రాంతాల్లో పవర్ కట్ అయ్యిందని, అలాగే సీసీటీవీ కెమెరాలు కూడా పనిచేయలేదని తెలిపారు. అయితే, బీజేపీ ఆదేశాల మేరకే ఇవన్నీ జరుగుతున్నాయంటూ మమత ఎక్స్‌లో పేర్కొన్నారు.వివిధ ప్రాంతాల్లో దశలవారీగా విద్యుత్ కోతలు జరిగినట్లు తనకు నివేదికలు వచ్చాయని మమతా పేర్కొన్నారు. హుగ్లీలోని సెరంపుర్, నాడియాలోని కృష్ణనగర్, బుర్ద్వాన్‌లోని ఆస్‌గ్రామ్, కోల్‌కతాలోని క్షుదీరమ్ వంటి ప్రాంతాల్లో సీసీటీవీలను ఆపివేయడం, స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంలోకి వాహనాల రాకపోకలు సాగించడం వంటి సంఘటనలు వెలుగులోకి వచ్చాయంటూ ఆరోపించారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాత్రంతా మేల్కొని ఉండి స్ట్రాంగ్ రూమ్‌లలోని ప్రజల ఓట్లను కాపడండని పేర్కొన్నారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే, వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు.'ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదు'మరోవైపు, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 293 సీట్లకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన చేసింది. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించేకునేందుకు అనుమతి లేదని స్పష్టం చేసింది. రాష్ట్రం మొత్తానికి నేడు ఈ నిబంధన కొనసాగుతుందని తెలిపింది. ఈ సందర్భంగా తమ ఏజెంట్లు ఓట్ల లెక్కింపు కేంద్రాలకు చేరుకోలేకపోతున్నారంటూ వివిధ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులపై కూడా ఈసీ స్పందించింది. ఈ సమస్యను పరిశీలించి త్వరగానే పరిష్కారం చూపిస్తామని పేర్కొంది.ఇదిలా ఉండగా, బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీల్లో రెండు దశల్లో జరిగాయి. సోమవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కిం పు ప్రక్రియ ప్రారంభమైంది. 294 అసెంబ్లీ స్థానాలున్న బంగాల్ అసెంబ్లీలో మెజారిటీ మార్కు 148. అయితే, ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని వార్తలు రావడంతో ఫల్టాలో తిరిగి రీపోలింగ్‌కు ఆదేశించడంతో, ప్రస్తుతానికి 293 స్థానాలకు మాత్రమే కౌంటింగ్ జరుగుతోంది.ఆ నియోజకవర్గంలో రీపోలింగ్?మరోవైపు, ఫల్టా నియోజకవర్గం మొత్తం రీపోలింగ్ నిర్వహించాలని శనివారం ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఫల్టాలోని మొత్తం 285 కేంద్రాల్లో ఈ నెల 21న రీపోలింగ్ ప్రక్రియ చేపట్టనుంది. అలాగే, 24వ తేదీన కౌంటింగ్ జరగనుంది. మరోవైపు, దక్షిణ 24 పరగణాల జిల్లాలోని 2నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో శనివారం రీపోలింగ్ జరిగింది. అందులో 87శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే, ఎన్నికల ఫలితాల వెల్లడి అనంతరం తమకు భద్రత కల్పించాలని డిమాండు చేస్తూ దక్షిణ 24 పరగణాల జిల్లాలోని ఫల్టా నియోజకవర్గంలో శనివారం వందల మంది స్థానికులు ఆందోళన చేపట్టారు. ఫల్టా, హసీం నగర్‌లలో ప్రజలు ఆందోళనలకు దిగారు. వారిలో ఎక్కువ మంది మహిళలున్నారు. చాలా మంది వద్ద బీజేపీ జెండాలున్నాయి. హసీం నగర్‌లో 7 గంటలపాటు రోడ్డును దిగ్బంధించారు.కాగా, ఫల్టాలో ప్రజాస్వామ్య ప్రక్రియ విధ్వంసమైందని ఎన్నికల సంఘం అధికార ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య ప్రక్రియ విధ్వంసాన్ని, తీవ్రమైన ఎన్నికల నేరాలను పరిగణనలోకి తీసుకుని ఫల్టాలోని అన్ని కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మరోవైపు, రెండు విడతల పోలింగ్ ముగిసిన తర్వాత కూడా బంగాల్?లో రాజకీయంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ప్రధానపోటీదారులైన టీఎంసీ, బీజేపీలు విజయం తమదేనంటూ ధీమా వ్యక్తం చేశాయి. అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బంగాల్‌లో 92.47 శాతం ఓటింగ్ జరగడం ఇదే తొలిసారి.

# ఎన్టీఆర్ తర్వాత విజయ్ : తొలి ఎన్నికల్లోనే సూపర్ హిట్ షో



**చెన్నై:** ఎన్‌టీఆర్, ఎంజీఆర్ తరహాలో స్టార్ హీరో విజ య్ సైతం తొలి ఎన్నికల్లోనే సూపర్ హిట్ అయ్యారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ విజిల్ గుర్తు ప్రభంజనం సృష్టించింది. విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ సింగిల్‌గానే 100కుపైగా అసెంబ్లీ సీట్లలో ఆధిక్యంలో ఉంది. దీంతో కాబోయే తమిళనాడు సీఎం హీరో విజయే అని స్పష్టమైంది. అయితే దక్షిణాదిన గత కొన్ని దశాబ్దాల్లో సినీరంగానికి చెందిన ఎంతోమంది స్టార్‌లు రాజకీయాల్లోకి వచ్చారు. అందులో సక్సెస్ రేటు చాలా తక్కువే. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ తర్వాత ఆ స్థాయిలో విజయం సాధించిన సినీతార దళపతి విజయ్ మాత్రమే కాడవం గమనార్హం. ఎన్టీఆర్ తర్వాత విజయ్ కాంత్, మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ లాంటి స్టార్ హీరోలు రాజకీయాల్లో వచ్చినా ఈ స్థాయిలో విజయం సాధించలేకపోయారు. ఈసందర్భంగా రాజకీయ అరంగేట్రంలోనే సీఎంలుగా అయిన ఎన్‌టీఆర్, ఎంజీఆర్‌ల ప్రస్థానంతో హీరో విజయ్ తాజా విజయాన్ని పోల్చి చూద్దాం.

తక్కువ సమయంలో అద్భుత ఫలితం హీరో విజయ్ చాలా తక్కువ టైంలోనే రాజకీయాల్లో అద్భుత ఫలితాన్ని సాధించారు. ఆయన 2024 ఫిబ్రవరి 2నే తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని ప్రకటించారు. 2024 ఆగస్టు 22న పార్టీ జెండాను, గీతాన్ని ఆవిష్కరించారు. 2024 అక్టోబర్ 27న టీవీకే సిద్ధాంతాలను విజయ్ ప్రకటించారు. ఈ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం 2026 జనవరి 22న అధికారికంగా 'విజిల్' గుర్తును కేటాయించింది. అంటే టీవీకే పార్టీకి గుర్తును మూడు నెలల క్రితమే కేటాయించారు. అయినప్పటికీ అతిస్వల్ప వ్యవధిలోనే అత్యంత వేగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజలకు తన పార్టీ గుర్తును, అజెండాను చేరవేయడంలో విజయ్ సక్సెస్ అయ్యారు. ఏ కూటమితోనూ పొత్తు పెట్టుకోకుండా మొత్తం 234 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని మార్చి 18నే ఆయన ప్రకటించారు.వ్యూహంలో ఎంజీఆర్ బాట వాస్తవానికి డీఎంకే పార్టీని సీఎన్ అన్నాదురై 1949 సెప్టెంబర్ 17న స్థాపించారు. ఆయన 1969 ఫిబ్రవరి 3న మరణించిన అనంతరం కరుణానిధి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ సమయానికి ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) డీఎంకే లోనే ఉన్నారు. ఆయనకు పార్టీలో మంచి పాపులారిటీ ఉండేది. అన్నాదురై మరణం అనంతరం రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీఎంకే పార్టీని నడిపే విషయంలో కరుణానిధి, ఎంజీఆర్ మధ్య విభేదాలు వచ్చాయి. 1971లో కరుణానిధి మంత్రి వర్గంలోనూ ఎంజీఆర్‌కు చోటు దక్కలేదు. దీంతో డీఎంకేలోనే ఉంటూ, కరుణానిధి సర్కారుకు వ్యతిరేకంగా ఎంజీఆర్ మాట్లాడటం మొదలుపెట్టారు. 1972లో డీఎంకే కోశాధికారిగా ఉన్న సమయంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. డీఎంకే మంత్రుల వ్యక్తిగత ఆస్తుల లెక్కలను విడుదల చేయాలని ఎంజీఆర్ డిమాండ్ చేశారు.కూటమి 144 సీట్లతో నిర్ణయాత్మక విజయాన్ని అందుకుంది. హీరో విజయ్ సైతం ఇలాంటి వ్యూహాన్నే క్షేత్రస్థాయిలో అమలు చేశారు. డీఎంకే, అన్నా డీఎంకేలకు ప్రత్యామ్నాయంగా టీవీకే పార్టీ నిలుస్తుందని విజయ్ చేసిన ప్రకటనలు నిజమయ్యాయి. ఈ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం.పొత్తుల్లో ఎన్‌టీఆర్, ఎంజీఆర్‌లకు పూర్తి భిన్నం నందమూరి తారక రామారావు (ఎన్‌టీఆర్) తన మొదటి ఎన్నికల్లో(1983) మేనకా గాంధీ నేతృత్వంలోని సంజయ్ విచార్ మంచ్ పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 294 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ 289 చోట్ల పోటీ చేయగా, పొత్తులో భాగంగా 5 స్థానాలను సంజయ్ విచార్ మంచ్‌కు వదిలిపెట్టారు. ఆ ఎన్నికల్లో టీడీపీ 202 స్థానాల్లో గెలిచి అధికారంలోకి వచ్చింది. ఇక ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) తన మొదటి ఎన్నికల్లో (1977) సీపీఎం, ఫార్వర్డ్ బ్లాక్ వంటి చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకొని పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఎంజీఆర్‌కు చెందిన అన్నా డీఎంకే పార్టీ సారథ్యంలోని సంకీర్ణ కూటమి మొత్తం 234 స్థానాల్లో పోటీ చేయగా, 144 చోట్ల విజయం దక్కింది. అన్నా డీఎంకే ఏకంగా 130 చోట్ల గెలుపు సాధించింది. హీరో విజయ్ ఇందుకు పూర్తి భిన్నంగా తమిళనాడు ఎన్నికల్లో సింగిల్‌గానే పోటీచేశారు. ఏ పార్టీతోనూ ఆయన పొత్తు పెట్టుకోలేదు. ఏ కూటమిలోనూ చేరలేదు. అయినా విజయ్‌ను ఘన విజయం వరించింది. తమిళనాడులో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే, ఏఐఏడీఎంకేల ఆధిపత్యానికి గండి కొడుతూ టీవీకే సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించే దిశగా దూసుకుపోతోంది.

# అసోం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు.. బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత గౌరవ్ గొగోయ్ ఓటమి



**అసోం:** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత గౌరవ్ గొగోయ్‌కు షాక్ తగిలింది. జోర్‌హాట్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నేత హితేంద్రనాథ్ గోస్వామి చేతిలో 28, 184వేల ఓట్ల తేడాతో గొగోయ్ ఓటమి పాలయ్యారు. ఈ ఫలితం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. అస్సాం మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ వారసత్వం, దాంతోపాటు జాతీయ స్థాయి ఇమేజ్‌తో బరిలోకి దిగిన గొగోయ్‌కు ఇది భారీ ఎదురుదెబ్బగా మారింది.మరోవైపు, హితేంద్రనాథ్ గోస్వామి మొదటి నుంచే ఆధిపత్యం కొనసాగిస్తూ వచ్చారు. కౌంటింగ్ ప్రారంభమైన 12 రౌండ్ల తర్వాత దాదాపు 19వేల ఓట్ల ఆధిక్యం సాధించారు. చివరికి గౌరవ్ గొగొయ్‌పై హితేంద్రనాథ్ 28వేలకు పైగా ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. మొత్తంగా 59, 113 ఓట్లు సాధించి బీజేపీ బలాన్ని మరోసారి నిరూపించారు. ఇది రాష్ట్ర కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ. పార్టీ రాష్ట్రాధ్యక్షుడు తన సొంత నియోజకవర్గంలోనే ఓడిపోవడం.. స్థానిక నేతలలో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే గొగోయ్ వ్యక్తం చేసిన ధీమా పూర్తిగా తలకిందులైంది. ఇదిలా ఉంటే ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ నేతృత్వంలోని బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి 126 స్థానాల్లో మెజారిటీ మార్క్‌ను దాటేసి మరోసారి అధికారాన్ని దక్కించుకుంది. హిమంత్ బిశ్వ శర్మ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది.

# ముఖ్యమంత్రి కాబోతున్న విజయ్‌ని చూసి గర్వపడుతున్నా

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అధినేత, నటుడు విజయ్ సత్తా చాటుతున్నారు. 100కు పైగా శాసనసభ సీట్లలో ఆధిక్యం ప్రదర్శిస్తూ పార్టీ శ్రేణులు, అభిమానుల్లో ఉత్సాహం నింపుతున్నారు. ఎన్నికల ఫలితాల్లో ముందంజలో ఉండడంపై విజయ్ తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. విజయ్‌కు తండ్రి అయినందుకు తాను ఎంతో గర్వపడుతున్నానని సినీ దర్శకుడు ఎస్.ఎ. చంద్రశేఖర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన కుమారుడికి అభినందనలు తెలిపారు.పొత్తు లేకుండానే టీవీకే విజయం సాధించడం విజయ్ ధైర్యసాహసాలను చూపిస్తోందని చంద్రశేఖర్ చెప్పారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వంతోనే విజయ్ పైకి వచ్చారని అన్నారు. తాను దర్శకుడైనా విజయ్ అవకాశాలను వెతుక్కుంటూ సొంతంగానే సినిమాల్లో నిలదొక్కుకుని ఈ స్థాయికి వచ్చారని గుర్తు చేసుకున్నారు. 30 ఏళ్లుగా సమాజానికి ఏదో ఒకటి చేయాలని విజయ్ కోరుకున్నారని, ఈరోజు అది నిజం కాబోతోందని చంద్రశేఖర్ పేర్కొన్నారు. విజయం దిశగా తన కుమారుడు దూసుకెళ్తుండటంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అసోంలో బీజేపీ హ్యాట్రిక్- ఫలించిన మోదీ, హిమంత వ్యూహం




**అసోం:** అసోంలో బీజేపీ వరుసగా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ నాయకత్వం, ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ క్షేత్రస్థాయి వ్యూహాలు ఈ విజయానికి ప్రధాన కారణమయ్యాయి. అధికార ఎన్‌డీఏ కూటమిలోని ప్రాంతీయ పార్టీల మద్దతు, బీజేపీ జనరంజక ఎన్నికల మేనిఫెస్టో కూడా ఈ భారీ విజయంలో కీలక పాత్ర పోషించాయి. మొత్తం మీద ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా కమల దళం విజయఢంకా మోగించింది. ఈ హ్యాట్రిక్ విజయంతో అసోంలో బీజేపీ పట్టు మరింత బలపడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసోంలో బీజేపీ హ్యాట్రిక్‌కు ఊతమిచ్చిన అసలుసిసలు కారణాలను ఈ కథనంలో తెలుసుకుందాం.నియోజకవర్గాల పునర్విభజన - కీలక మార్పు 2023లో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ద్వారా అసోంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాల భౌగోళిక సరిహద్దులను మార్చారు. దీనివల్ల సీట్ల సంఖ్య 126గానే ఉన్నప్పటికీ, నియోజకవర్గాల పేర్లు, భౌగోళిక సరిహద్దులలో భారీ మార్పులు జరిగాయి.

దాదాపు 23 పాత నియోజకవర్గాల పేర్లను రికార్డుల నుంచి తొలగించి, వాటిని పక్కన ఉన్న నియోజకవర్గాల్లో విలీనం చేశారు. ఈక్రమంలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ముక్కలు చేసి, వేర్వేరు నియోజకవర్గాల్లో కలిపారు. దీనివల్ల గతంలో ఒకే చోట నిర్ణయాత్మక శక్తిగా ఉన్న ఆ వర్గం ఓటర్లు, ఇప్పుడు వేర్వేరు చోట్ల మైనారిటీలుగా మారిపోయారు. ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్న రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాలను కలిపి ఒకే నియోజకవర్గంగా మార్చారు. ఫలితంగా, గతంలో మూడు సీట్లలో గెలిపించగలిగే ఓటర్లు, ఇప్పుడు కేవలం ఒకే సీటుకు పరిమితమయ్యారు.గతంలో అసోంలో ముస్లిం ఓటర్లు దాదాపు 35 నియోజకవర్గాల్లో కింగ్ మేకర్లుగా ఉండేవారు.

# బిజెపికి మరింత శక్తి !

బెంగాల్,తమిళనాడు, కేరళం ప్రజలు మార్పు కోరుకున్నారు. ఈ మార్పు ఎక్కువగా బిజెపికే లాభించింది. ముఖ్యంగా బెంగాల్, తమిళనాట పాలకుల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. కేవలం కుటుంబ పాలనతో ప్రజలను విస్మరించిన మమత, స్టాలిన్‌లకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పారు. బిజెపికి కొత్త శక్తిని ఇచ్చారు. దేశమంతా ఎన్నికల ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూసినా..అందరి దృష్టి కేవలం బెంగాల్‌పైనే ఉంది. బెంగాల్లో మమతా బెనర్జీని బిజెపి మట్టికరిపిస్తుందా లేదా అని ఎదురు చూశారు. అనుకున్నట్లుగానే, మోడీ, అమిత్ షా ద్వయం బెంగాల్లో కూడా పాగా వేశారు. అస్సాంలో పట్టు నిల్పుకున్నారు. కలకత్తా కాళీ కరుణించింది. బిజెపికి పగ్గాలు అప్పగించిది. ఇక డబుల్ ఇంజిన్ సర్కార్ అక్కడా మార్పు కోసం యత్నించ నుంది. దేశంలో నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి జరిగిన ఎన్నికల ఫలితాలు మార్పును సూచించాయి. ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా ఫలితాలు వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ ఖాతాలో మరో రాష్ట్రం పడగా, తమిళనాడులో టివికె పార్టీ తొలి ప్రయత్నంలోనే అధికారం దక్కించుకోబోతోంది. ఇక్కడ డిఎంకె మళ్లీ విజయం సాధిస్తుందన్న అంచనాలు తలకిందులయ్యాయి. కేరళంలో దశాబ్దం తరవాత కాంగ్రెస్ కూటమి అధికారం లోకి రాబోతోంది. ఇక అసోం, పాండిచ్చేరిలో బిజెపి అధికారం నిలుపుకుంది. మొత్తంగా బెంగాల్లో మమత, తమిళనాట స్టాలిన్‌ల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. ఇది వారి స్వయంకృత ఓటమిగానే చూడాలి. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు కేరళం విజయం ఆ పార్టీకి ఊరటనిచ్చే అంశం. తమిళనాట పార్టీ పెట్టిన రెండేళ్లలోనే అధికారం చేపట్టబోతున్న విజయ్ ఓ రకంగా చరిత్ర సృష్టించారనే చెప్పాలి. నిరంకుశంగా పాలించడంతో పాటు కేవలం దక్షిణాది, హిందీ వ్యతిరకత ప్రదర్శించిన డిఎంకెకు ప్రజలు గుపారం చెప్పారు. బెంగాల్లో మమతా బెనర్జీ ఏకపక్ష రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. బంగ్లాదేశ్‌కు సరిహద్దు రాష్ట్రంగా ఉన్న బెంగాల్లో అవినీతి, అధికార దురహంకారం పెచ్చుమీరాయి. 15 ఏళ్లపాటు రాజ్యమేలిన బెంగాల్లో మమతా బెనర్జీ రాష్ట్రాన్ని మాఫియా కోటగా తయారు చేసుకున్నారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదు. ఓట్ల కోసం అక్ర చొరబాటుదారులను చేరదీశారు. వారికి ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు మంజూరయ్యాయి. బంగ్లా వసలదారుల పెత్తనంలో సొంత రాష్ట్రం ప్రజలు నలిగి పోయారు. పరాయి ప్రజలుగా మారారు. అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు నిత్యకృత్యం అయ్యాయి. ఇవన్నీ ఎదరించిన వారిని మట్టు పెట్టారు. దాడులు, విధ్వంస రచన సాగింది. అందుకే వీటిలో పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. వరుసగా నాలుగోసారి మమతా బెనర్జీ అధికారాన్ని అందుకుంటారా లేకుంటే మమత పాలనకు బీజేపీ చరమ గీతం పాడనుందా అంటూ ఈ రాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దాదాపు 50 ఏళ్ల పాటు.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని రెండు పార్టీలే పాలించాయి. 34 సంవత్సరాలు జ్యోతిబసు నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్, ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని ఏలాయి. కానీ ఈ సారి పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ పాగా వేయడంతో అక్కడ కొత్త చరిత్ర లిఖితం కాబోతోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర పోరు నడించింది. ఆ సమయంలో బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో మమతా బెనర్జీ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. దాదాపుగా ఐదేళ్లుగా అక్కడ బిజెపి వివిధ సమస్యలపై పోరాడుతూ వచ్చింది. అందుకు ఫలితం దక్కింది. బెంగాల్లో బిజెపి కాషాయ జెండా ఎగరేయడం ఓ చరిత్రగా చూడాలి. ఇకపోతే ఈ విజయం ఓ రకంగా మోడీ, అమిత్ షాల పట్టుదల, వ్యూహాత్మక రాజకీయాలకు నిదర్శనంగా చూడాలి. రాష్ట్రంలో గత మూడు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన టీఎంసీ నాలుగోసారి విజయంపై ధీమాగా ఉన్నప్పటికీ ప్రజలు ఛీకొట్టారు. మరోవైపు బెంగాల్‌లో పాగా వేయాలని శక్తియుక్తులన్నీ ధారపోసిన బీజేపీ కూడా తనదే విజయం అనిచాటుకుంది. ప్రధాని మోడీ, అమిత్ షాలు ఇక



విజయోత్సవాల్లో పాల్గొనడానికి వస్తామని చెప్పారు. ఎగ్జిట్‌పోల్స్‌లో ఎక్కువశాతం మాత్రం బీజేపీకే అనుకూలంగా వచ్చాయి. అయితే, తాము 200 పైచిలుకు స్థానాల్లో గెలవబోతున్నామని సీఎం మమత ప్రకటించారు. కానీ ఓటర్లు బిజెపికే పట్టం కట్టారు. ఇక కేరళ విషయానికి వస్తే ఎన్నికల అయిపోగానే ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ తన పేరు వెనుక సీఎం అనే పదాన్ని తొలగించు కున్నారు.. వృద్ధాప్యంతో పాటు పలు అవినీతి, కుంభకోణాల కారణంగా అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. కేరళలో ఎల్‌డిఎఫ్ లేదా యూడిఎఫ్ అధికారం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత పదేళ్లుగా సినరయ్ విజయ్ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ప్రజలు మార్పు కోరుకోవడంతో యూడిఎఫ్‌కు మళ్లీ అధికారం దక్కడం ఖాయమయ్యింది. ఇక తమిళనాడు లో ఓట్ల లెక్కింపునకు ఒకరోజు ముందే రిసార్టు రాజకీయాలు మొదలయ్యాయి. ఈసారి రాష్ట్రంలో హంగ్ వస్తుందని.. తానే కింగ్ మేకర్ అవుతానన్న ధీమాతో ఉన్న టీవీకే అధ్యక్షుడు దళపతి విజయ్, తన ఎమ్మెల్యేలందరిని రిసార్టుకు తరలించే ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా ఆయనే కింగ్ అయ్యారు. అయితే పూర్తి మెజార్టీకి దూరంలో ఉన్నారు. దీంతో ఇతర పార్టీలతో జట్టుకట్టక తప్పనిపరిస్థితి ఏర్పడింది. ఈక్రమంలో అన్న డిఎంకె కూడా రెండోస్థానంతో సత్తా చాటింది. ఎప్పుడూ ద్విముఖ పోరు జరిగే తమిళనాడులో ఈసారి త్రిముఖ పోరు సాగింది. దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను డీఎంకే లేదా అన్నాడీఎంకే పార్టీలే శాసిస్తుండగా.. వీటి మధ్యలోకి ఈసారి'తమిళ వెట్రి కళగం' (టీవీకే) పార్టీతో సినీనటుడు విజయ్ ప్రవేశించారు. సీఎం స్టాలిన్ నేతృత్వంలోని అధికార డీఎంకేదే ఈసారి కూడా అధికార మని మె జారిటీ ఎగ్జిట్‌పోల్ సర్వేలు ప్రకటించాయి. 'యాక్సిస్ మై ఇండియా' మాత్రం విజయ్ పార్టీ ఏకంగా 120 వరకు సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. విజయ్ పార్టీ గెలవడంతో ఇప్పుడు తమిళనాడు లో సరికొత్త రాజకీయ శకం మొదలైనట్లే. మొత్తంగా ఫలితాలు బిజెపిలో ఆశావహ దృక్పథాన్ని నిలిపాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా కొంత తోడ్పడిందనే చెప్పాలి.

# బెంగాల్లో బిజెపి స్పష్టమైన ఆధిక్యం

**సర్ ప్రక్రియతో ఓట్లను దొంగిలించిన బిజెపి**

**సిఎం మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు**

**కోల్‌కతా,మే4:** పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో భాజపా 190 స్థానాల్లో ముందంజలో ఉండడంతో అక్కడ బిజెఇప ప్రభుత్వ ఏర్పాటు దాదాపుగా ఖాయమయ్యింది. ఈ క్రమంలో సీఎం మమతా బెనర్జీ కీలక ప్రకటన విడుదల చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో భాజపా ఓట్లను దొంగిలించిందని ఆరోపించారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను విడుదల చేశారు. 'ఏజెంట్లు, అభ్యర్థులు ఎవరూ కౌంటింగ్ కేంద్రాలను విడిచి వెళ్లొద్దని విజ్ఞప్తి చేస్తున్నా. ఇది భాజపా పథకం. మొదటి రెండు, మూడు రౌండ్లలో వారే ఆధిక్యంలో ఉన్నట్లుగా చూపిస్తారని నేను ముందు నుంచి చెబుతూనే ఉన్నాను. కొన్నిచోట్ల రెండు, మూడు రౌండ్ల తర్వాత కౌంటింగ్ ఆపేశారు. టీఎంసీని అణచివేసేందుకు కేంద్ర బలగాలను బలవంతంగా ఉపయోగిస్తున్నారు. సీట్ల ఆధిక్యంపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల సంఘం కేంద్ర బలగాలతో కలిసి ఇష్టానుసారం వ్యవహరిస్తోంది. రాష్ట్ర పోలీసులు కూడా కేంద్ర బలగాలకు పూర్తిగా లొంగిపోయారు' అని మమత ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఏజెంట్లు, కార్యకర్తలు ఆందోళన చెందొద్దని, ధైర్యంగా



ఉండాలని కోరారు. ఇంకా చాలా రౌండ్లు ఉన్నాయని.. తుది ఫలితాల్లో తమదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. కాగా.. 293 సీట్లకు ఓట్ల లెక్కింపు జరుగుతుండగా.. 190 స్థానాల్లో భాజపా ఆధిక్యంలో ఉంది. టీఎంసీ 97 స్థానాల్లో, కాంగ్రెస్ 1 చోట ఆధిక్యంలో ఉన్నాయి. ఈ క్రమంలో ఎన్నికల కౌంటింగ్‌కు ముందు బీజేపీపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. చాలా ప్రాంతాల్లో విద్యుత్ కోతలు చోటు చేసుకున్నాయన్నారు. సీసీ టీవీలు కూడా ఆఫ్ అయ్యాయని పేర్కొన్నారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లు ఉంచిన ప్రదేశాలకు వాహనాల రాకపోకలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ఇవన్నీ బీజేపీ అదేశాల మేరకే జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో ఈ పరిస్థితులు నెలకున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ పార్టీ కార్యకర్తలకు సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే.. వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని వారికి సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. అలాగే సీసీ టీవీ ఫుటేజ్ కోసం అధికారులను డిమాండ్ చేయాలని కేడర్‌ను పశ్చిమ బెంగాల్ సీఎం కోరారు. మరోవైపు కోల్‌కతాలోని ఖుదీరామ్ అనుశిలిని స్టేడియంలో కెమెరా ఆఫ్ చేసి ఉన్న కంప్యూటర్ స్క్రీన్ వీడియోను మమత కేబినెట్‌లోని మంత్రి శశి పంజా తన ఎక్స్ ఖాతా ద్వారా పంచుకున్నారు. వీడియో ఆఫ్ చేసిన ఫుటేజ్ తమకు చూపించాలని అధికారులను తాము డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. తమ పోరాటం కొనసాగుతుందని వివరించారు. శ్యామ్‌పుకూర్ అసెంబ్లీ స్థానం నుంచి టీఎంసీ అభ్యర్థిగా శశి పంజా బరిలో నిలిచారు.



# తమిళనాట విజయ్ పార్టీ ఆధిక్యం

- **విజయ్ ఇంటి వద్ద పోలీస్ బలగాల మొహరింపు**
- **విజయోత్సవాల్లో విజిలస్ వేసిన కుటుంబ సభ్యులు**

**చెన్నై,మే4:** తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో టీవీకే సత్తా చాటుతోంది. దీంతో గెలుపు అవకాశాలు కనిపిస్తున్న వేళ ఆ పార్టీ అధినేత విజయ్ ఇంటి వద్ద అధికారులు భద్రత పెంచారు. భారీగా చేరుకున్న పోలీస్ బలగాలు అక్కడ మొహరించాయి. ప్రస్తుతం విజయ్ పార్టీ 100కు పైగా స్థానాల్లో అధిక్యంలో హవా కొనసాగిస్తోంది. ఈనేపథ్యంలో విజయ్ ఇంటి వద్దకు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఇతర వాహనాలను ఆయన ఇంటివైపు వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నారు. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు తాజా ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం విజయ్ నేతృత్వంలోని తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన టీవీకే అనూహ్యరీతిలో రాణిస్తోంది. విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత పోటీ చేసిన మొదటి ఎన్నికల్లోనే ఈ స్థాయి ఆధిక్యాన్ని ప్రదర్శించడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# కేరళంలో యూడిఎఫ్‌కు పూర్తి ఆధిక్యం

**కేరళ కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు**

**కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిన కెసి వేణుగోపాల్**

**ప్రజలు మార్పు కోరుకున్నారన్న శశిథరూర్**

**తిరువనంతపురం,మే4:** కేరళం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ప్రస్తుతం యూడీఎఫ్ 97 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, అధికార ఎల్‌డీఎఫ్ 42 సీట్లలో లీడింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో యూడీఎఫ్ విజయం తథ్యంగా కనిపిస్తోంది. దీంతో కేరళం తదుపరి సీఎం ఎవరనే చర్చ మొదలైంది. ఈ విషయంపై కాంగ్రెస్ నేత, కేరళంకు చెందిన తిరువనంతపురం ఎంపి శశిథరూర్ స్పందించారు. రాష్ట్రంలో ఓటర్లు మార్పు కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని శశిథరూర్ తెలిపారు. పాలన పట్ల మరింత నిర్మాణాత్మకమైన, దూరదృష్టితో కూడిన విధానం వైపు ఓటర్లు మారుతున్నట్లు ఈ తీర్పు సూచిస్తుందన్నారు. పాలక కూటమికి చెందిన కొందరు మంత్రులకు, ఎమ్మెల్యేలకు ప్రజలు వ్యతిరేకంగా ఓటు వేశారు. వారికి ఓటు వేయడం అంటే, దుష్పరిపాలన కొనసాగడమేనని ప్రజలు గ్రహించారు. ఇది ఓటర్ల విచక్షణకు అద్భుతమైన సంకేతం. ఫలితం ఊహించిన దానికంటే మెరుగ్గా ఉంది. ఇక్కడ సునాయాసంగా మెజారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలం. తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే విషయం నాకు తెలియదు. హైకమాండ్ తుది నిర్ణయం తీసుకుంటుంది' అని థరూర్ సమాధానమిచ్చారు కేరళంలో యూడీఎఫ్ గెలిస్తే ముఖ్యమంత్రి అయ్యేందుకు పార్టీలో చాలా మంది అర్హులు ఉన్నారని , అయితే ఆ పదవికి ముగ్గురి పేర్లను పరిశీలిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పీజే కురియన్ శనివారం తెలిపారు. అయితే ఆయన ఆ ముగ్గురి పేర్లను వెల్లడించలేదు. ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో హైకమాండ్ తీసుకునే తుది నిర్ణయాన్ని పార్టీలోని ప్రతిఒక్కరూ ఆమోదిస్తారని ఆయన చెప్పారు. అయితే అందరి దృష్టి కెసిఆ వేణుగోపాల్‌పై ఉందని ప్రచారం. కేరళం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూనైటెడ్ డెమెక్రటిక్ ఫ్రెంట్ (యూడీఎఫ్) కూటమి తన సత్తా చాటింది. మొత్తం140 అసెంబ్లీ స్థానాలకు గాను 100కు పైగా నియోజకవర్గాల్లో యూడీఎఫ్ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. దీంతో కేరళం రాజధాని తిరువనంతపురంలోని కేపీసీసీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు మిన్నంటాయి. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ కేక్ కట్ చేశారు. సహచర నేతలకు ఆయన మిఠాయిలు పంచి పెట్టారు. కార్యాలయం వెలుపల కార్యకర్తలు, నేతలు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కేరళం ప్రదేశ కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి పార్టీ శ్రేణులు పోటెత్తాయి. అందుకు సంబంధించిన వీడియోలను పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. దాదాపు దశాబ్దం తర్వాత కేరళంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుండడంతో.. ఆ పార్టీ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ కేవలం 40 స్థానాల్లోనే అధిక్యతను ప్రదర్శిస్తుంది.



# ఇల్లందు తాహసిల్దార్ కార్యాలయం ముందు న్యూడెమోక్రసీ పార్టీ శ్రేణుల ధర్నా

- పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
- అవునూరి మధుడిమాండ్.

**ఇల్లందు న్యూస్:-** అకాల వర్షం వలన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు,ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వ రరావు మాట్లాడుతూ ఇల్లందు మండలంలో విపరీతమైన ఈదుర గాలులతో మామిడి కాయలు నేలమట్టమయ్యాయని,మొక్కజొన్న పంటలు పూర్తిగా తడిసి తీవ్ర నష్టాన్ని కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన పంటలను సర్వేచేసి తగిన నష్టపరి హారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, నాయకులు కొక్కు సారంగపాణి,ఎండి. రాసుద్దీన్,పూనెం రంగన్న, మోకాళ్ళ రమేష్,కల్తి వెంకటేశ్వర్లు,వాంకుడోత్ మోతిలాల్,బానోత్ సంతు,మోకాళ్ళ కృష్ణ,గుర్రం యాదగిరి, జరుపుల రమేష్, మంగీలాల్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాలలను వేధించిన దాడులు చేసిన సహించేది లేదు జిల్లా అధ్యక్షులు రమణమూర్తి



**ఇల్లందు న్యూస్ :-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ని మాలలను వేధింపులకు గురిచేసిన, దాడులకు పాల్పడ్డ సహించేది లేదని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రమణమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి, జిల్లా కార్యదర్శి రమేష్, ఇల్లందు పట్టణ అధ్యక్షులు సాల్మన్ రాజు, బాధితుడు జ్ఞాన సుందరం లు హెచ్చరించారు. సోమవారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జెకె కాలనీ సంజయ్ నగర్ రహదారి ప్రక్కన నివసిస్తున్న మెడికల్ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి జ్ఞాన సుందరాన్ని అదే ప్రాంతంలో నివసిస్తున్న అంజిబాబు, అతని భార్య రాజకుమారిలు మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని వారి వద్ద ట్యూషన్ కి వస్తున్న పిల్లల ద్వారా సూటిపోటి మాటలు చెప్పిస్తున్నారని వారు తెలిపారు. ఇటీవల జ్ఞాన సుందరం లేని సమయంలో అతనికి సంబంధించిన పది బస్తాల సిమెంటు, పునాది బండలను ఎత్తుకెళ్లి తన ఇంటి ముందు చదును చేసుకున్నారని ఈ విషయాన్ని జ్ఞాన సుందరం పట్టణ సీఐ కి పలు మార్లు ఫిర్యాదు చేశామని ఫలితం లేకపోవడంతో డిఎస్పి కి సైతం ఫిర్యాదు చేశామని వారు సానుకూలంగా స్పందించి మాట్లాడి పంపించారని వారు తెలిపారు. ఇది ఇలా జరుగుతుండగా మరోసారి జ్ఞాన సుందరం ఊరికి వెళ్ళినప్పుడు తన ఇంటి ఆవరణలో పెట్టిన టు వీలర్ లో ని సైలెన్సర్ లో ఇసుక తొ నింపారని ఇంటి ఆవరణ అంతా చెత్తచెదారంతో నింపారని వారు తెలిపారు. ఈ విషయాన్ని సైతం పోలీసులు తెలియ జేశామని వారు పేర్కొన్నారు. ఈ విధంగా జ్ఞాన సుందరం కుటుంబాన్ని మానసికంగా వేధింపులకు గురిచేస్తూ ఇబ్బంది పెడుతున్న భార్యాభర్తలైన అంజిబాబు రాజకుమారిని విచారించి జ్ఞాన సుందరానికి తగిన న్యాయం చేయాలని జాతీయ మాల మహానాడు నేతలు ఇల్లందు ప్రెస్ క్లబ్ ద్వారా పోలీసు వారికి మనవి చేస్తున్నట్లు తెలిపారు. లేనిపక్షంలో పై ఉన్నతాధికారులను కలిసి మానసిక వేధింపులకు గురిచేస్తున్న భార్యాభర్తల పై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొని జ్ఞాన సుందరానికి తగు న్యాయం చేసేందుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. న్యాయం జరగని పక్షంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఆదేశాల, సూచనల ప్రకారం న్యాయం లభించేంతవరకు పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. జ్ఞాన సుందరానికి సంబంధించిన సిమెంటును ,బండరాళ్లను ఎత్తుకెళ్లడమే గాక పైనుంచి మానసిక వేధింపులకు గురి చేస్తున్న జెకె, సంజయ్ నగర్ నివాసులైన భా ర్యాభర్తలు అంజిబాబు రాజకుమారిని ల పై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని వారు కోరారు. సిమెంటు బండరాలను ఎతు_త్తకెళ్లిన దాని గురించి సాక్ష్యం కూడా ఉందని మాల మహా నాడు నేతలు తెలిపారు. ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిని పిలిపించి తగు న్యాయం చేయాలని వారు కోరారు.

# రెండు రాష్ట్రాల నృత్య పోటీల కర పత్రాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్

**ఇల్లందు న్యూస్:-** కీర్తిశేషులు బాల అండ్ సాయి జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వి బి సి సి యూత్ సహకారంతో ఇల్లందులోతెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల నృత్య పోటీల కరపత్రాన్ని సోమవారం ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ , 13వ వార్డ్ కౌన్సిలర్ దండు సారయ్య10 వ వార్డు కౌన్సిలర్ మెరుగు కార్తీక్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి డాన్స్ పోటీలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కళలు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడటమే కాకుండా, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి



వచ్చే యువతకు తమ ప్రతిభను నిరూపించుకునే మంచి వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.అలాగే నిర్వాహకులు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు గెలుపోటములను పక్కనపెట్టి తమ ప్రతిభను ప్రదర్శించాలని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు.ఈ డాన్స్ పోటీలు 2026 జూన్ 14 (ఆదివారం) ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభమవుతాయని
పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, పాల్గొనే కళాకారులందరికీ భోజన సదుపాయం కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ముఖ్య నియమాలు:
పాల్గొనేవారు తమ పాటలను పెన్ డ్రైవ్ లేదా మొబైల్లో తీసుకురావాలని క్లాసికల్ డ్యాన్స్ గరిష్ట సమయం -- 5 నిమిషాలుఫోక్ ఁ వెస్ట్రన్ డ్యాన్స్ గరిష్ట సమయం -- 4 నిమిషాలుప్రతి విభాగంలో కనీసం 10 ఎంట్రీలు ఉంటేనే బహుమతులు ఇవ్వబడతాయన్నారు.ఈ పోటీలను విజయవంతం చేయడానికి ఇల్లందుతో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన కళాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఆదివాసుల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్ మహేందర్ జి కి వినతి పత్రం అందజేత
- మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య

**ఏటూరు నాగారం :** ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియాలో భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులు చట్టాలు జీవోలు అమలు చేయాలని ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరాండం ఇచ్చిన గొప్ప వీరయ్య ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న పాలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకు ఎలాంటి హక్కులు రైట్స్ లేవు కనుక ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఏవైనా ఆదివాసులకు ఇవ్వాలని రాజపేట గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 281/1,లో281-26 ఎకరంలో ప్రభుత్వ భూమి ఉన్నది ఇట్టి భూమి నిరుపేదలైన గిరిజనులకు ఇవ్వాలని కోరుతూ రాజపేట రెవెన్యూ గ్రామం లో గిరిజనేతర బోగస్ పట్టాలకు ఇసుక మేటల పర్మిషన్ రద్దు చేయాలని పద్మార్ రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 107/1లో 0-8 గుంటల ప్రభుత్వ భూమిని గిరిజన చట్టాల ప్రకారం ఆదివాసి



గిరిజనుల ఇవ్వాలని షెడ్యూల్ ఏరియాలో పట్టా భూముల పేరుతో ఇసుక మేటలకు భవిష్యత్తులో గిరిజన చట్టాలకు విరుద్ధంగా సర్వేలు చేయొద్దు ఏజెన్సీ ప్రాంతం ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం మంగపేట కన్నాయిగూడెం నూగూర్ వెంకటాపురం వాజేడు తదితర మండలాలలో పట్టా భూములలో ఇసుక మేటలకు ఇచ్చిన పర్మిషన్ రద్దు చేయాలని కోరుతూ మంగపేట తహసిల్ పరిధిలో 23 రెవెన్యూ గ్రామాలు ఉన్నవి గిరిజన ఆదివాసి రైతుల తాత ముత్తాతల నుండి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు లేవు సర్వే చేసి రికార్డు ఎక్కించాలని భూముల సమస్యలు సరిహద్దులు వివాదములు భూ సమస్యలు గ్రామాల మధ్య సరిహద్దులు సమస్యలు ఉన్నందున పరిష్కరించాలని మా సర్వేయర్ డిప్టేషన్ రద్దు చేసి మా తాహసిల్ కు పంపగలరని కోరుతూ ఏజెన్సీ ప్రాంతం ఖనిజ సంపద తరలి పోతున్నందున ఏటూర్ నాగారం మండలం చిన్న బోయినపల్లి వద్ద ఆదివాసి మైనింగ్ చెక్ పోస్ట్ మంజూరు చేసి హై కోర్ట్ సుప్రీంకోర్టు ఖర్చుల నిమిత్తం ప్రతి లారికి 200 రూపాయల చొప్పున జనరల్ ఆదివాసి సంఘాలకు ఎటువంటి ఆదాయం లేనందున ఆదివాసి మైనింగ్ చెక్ పోస్ట్ ఒక క్యూబిక్ మీటర్ కు 10 రూపాయల చొప్పున ఆదివాసి సంఘాలకు ఇవ్వాలని గిరిజన సొసైటీలకు ఇసుక క్వారీల డీఎల్సీలు నిర్వహించాలని కోరుతూ వేసవికాలం కాబట్టి ఆదివాసి గిరిజన గుడెలలో గ్రామాలలో తాగునీటి సమస్య మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలు 1/59,1/70, పెసా ఎల్టిఆర్ చట్టాలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోరిన మన్యసీమ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, మన్యసీమ జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమల్ రావు, మన్యసీమ నాయకులు పునెం రాములు, మన్యసీమ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# స్లీపర్ డాగ్తో వ్యాపార సముదాయాలపై పోలీసుల ముమ్మర తనిఖీలు



**గోవిందరావుపేట :** పస్రా , ఎస్సై తాజుద్దీన్ ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో పోలీసులు సోమవారం ఉదయం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కిరాణా షాపులు, మెడికల్ షాపులు, హోటళ్లతో పాటు ఇతర వ్యాపార సముదాయాలను ప్రత్యేక శిక్షణ పొందిన స్లీపర్ డాగ్ సహాయంతో సోదాలు చేశారు. నిషేధిత గుట్కాలు, సిగరెట్లు, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల విక్రయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వ్యాపారులకు సూచించారు.గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. “ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలం. మీ అప్రమత్తతే సమాజ భద్రతకు బలం” అని పోలీసులు పేర్కొన్నారు.ఈ తనిఖీలతో గ్రామంలో భద్రతా చర్యలు మరింత బలోపేతం అవుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# బ్యాంకుల భద్రతపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు




**గోవిందరావుపేట :** పస్రా,ఎస్సై తాజుద్దీన్ ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో బ్యాంకులు, ఏటీఎంల భద్రతపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకే ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు బ్యాంకులను సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంకులలో ఉన్న సెక్యూరిటీ గార్డులు, వాచ్మెన్ల విధి నిర్వహణను పరిశీలించారు. ఏటీఎంల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అలారం సిస్టమ్లను సమీక్షించారు. ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అన్న దానిపై ఆరా తీశారు.బ్యాంకు మరియు ఏటీఎం సిబ్బందికి పోలీసులు పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇటీవల కరీంనగర్లో జరిగిన బంగారం దుకాణం దోపిడీ ఘటనను ఉదాహరణగా తీసుకుని, ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.“మీ సమాచారం ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు... ఒక నేరాన్ని అడ్డుకోవచ్చు. మీ సహకారం సురక్షిత సమాజానికి మా బలం” అని పోలీసులు తెలిపారు.ఈ తనిఖీలతో ప్రాంతీయంగా భద్రతా చర్యలు మరింత బలపడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీల్లో నిధుల గందరగోళం

- 15వ ఫైనాన్స్ నిధులు దుర్వినియోగం
- కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT PANCHAYAT OFFICER, MULUGU.

No. 419/15th Fin /2026/A1-5 Dated. 30-04-2026.

:: Show cause Notice ::

Sub : - Estt - Panchayat Secretaries - GP Chinthoor of Wazeedu Mandal - Misuse of funds from 15th finance and not upload proper relevant documents and vouchers- Negligence in discharging legitimate duties - Show cause Notice issued - Reg.

Ref: - 1. Release of 15th Finance Commission Grants for 2023-24 &2024-25.
2. Reports submitted by the MPO concerned on 22.04.2026.
3. Review meeting on 30.04.2026.

000

Through the reference 1st cited, the Government has released 15th Finance Commission Grants (Tied and Untied) for the financial years 2023-24 and 2024-25 to all the Gram Panchayats in the District.

Through the reference 2nd cited, the Commissioner PR&RE Hyderabad instructed that, it has come to the notice of the undersigned during verification of records through the MPOs that irregularities have been noticed in respect of 15th Finance Commission Grant works of ChinthoorGram Panchayat, Wazeedu Mandal. The Panchayat Secretary Expenditure booked Rs.29,78,995/- out of Rs. 32,73,909/-

The following lapses were observed:

- Annual Action Plan not maintain
- Incorrect Head of Accounts
- Mismatch of Financial Year
- Improper Supporting Documents
- Invalid Geo-tagged Images

In this regard, it is noticed that, the Panchayat Secretary, GP Chinthoorof Wazeedu Mandal has failed to discharge his legitimate duties as per Section 43 of Telangana Panchayat Raj Act, 2018 and G.O.Ms.No.108 PR&RD (Pts.VI) Dept., dt.26.09.2018.

Therefore, in view of the above, the Panchayat Secretary, GP Chinthoorof Wazeedu Mandal is hereby directed to rectify the above lapses immediately and submit the explanation within (3) days without fail, otherwise the action will be initiated with available records as per TSCS (CC&A) Rules, 1991.

District Panchayat Officer,
Mulugu.

To,
The Panchayat Secretary, GP Chinthoorof Wazeedu Mandal (through MPDO),
The Mandal Parishad Development Officer, MPP Wazeedu with an instruction to serve the SCN to the individual and return the acknowledgment.

Copy to the Mandal Panchayat Officer, MPP Wazeedu requested to verify the records and submi physical vouchers to this office within (3) days.
Copy to the Divisional Panchayat Officer, Mulugu for necessary action.
Copy to the Additional Collector (LBs), Mulugu.

**ఏటూరు నాగారం :** గ్రామ పంచాయతీల్లో నిధుల గందరగోళం నేలకొంది 15వ ఫైనాన్స్ నిధులు లెక్క పత్రాలు లేకుండా పంచా యతీ కార్యదర్శులు తమ ఇష్టాను సారంగా దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెలువెత్తుతు న్నాయి ?ములుగు జిల్లా వాజేడు, గోవిందరావుపేట, వెంకటాపురం మండ లాల పరిధిలోని పలు గ్రామ పంచాయ తీల్లో నిధుల వినియోగంపై తీవ్ర అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. పాత్రపురం, వెంకటాపురం, వీఆర్కే పురం, చల్పాయి, పసర, చింతూరు, పేరూరు, మురుమూర్, గుమ్మడిదొడ్డి, కృష్ణాపురం, నాగారం. బెస్త గూడెం. గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పం చాయతీ అధికారి షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.2023--24 మరియు 2024--25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల వినియోగంపై నిర్వహించిన తనిఖీల్లో అనేక లోపాలు బయటపడినట్లు సమాచారం. ఎంపీడీవో సమర్పించిన నివేదిక ఆధారంగా అధికారులు చేసిన పరిశీలనలో ఖర్చుల వివరాల్లో లెక్కల తేడాలు, సరైన పత్రాలు లేకపోవడం వంటి అంశాలు వెలుగుచూశాయి.గుర్తించిన ప్రధాన లోపాలు:వార్షిక కార్యాచరణ ప్రణాళిక లేకపోవడంఖాతాల నమోదులో తప్పులుఆర్థిక సంవత్సరాల మధ్య అసమానతలుసరైన ఆధార పత్రాలు లేకపోవడంజియో ట్యాగ్ ఫోటోలలో అసమంజసతలుఈ చర్యలు పంచాయతీ రాజ్ చట్టానికి విరుద్ధమని అధికారులు పేర్కొంటున్నారు. సంబంధిత కార్యదర్శులు 3 రోజుల్లోగా వివరణ సమర్పించాలని ఆదేశాలు జారీ చేయగా, విఫలమైతే ఝూజా (జజడూ) నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇదిలా ఉండగా, మండల పంచాయతీ అధికారులు రికార్డులు, వౌచర్లు సమర్పించాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. డ్రా చేసిన నిధులకు సరైన పత్రాలు లేకుండా ఖర్చులు ఎలా జరిగాయన్న అంశంపై అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో నిధుల గోల్మాల్ వెలుగులోకి రావడంతో “నిధులు ఎక్కడికి పోయాయి?” అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం స్థానికంగా కలకలం రేపుతోంది. పంచాయతీ అక్రమాలపై దర్యాప్తు వేగవంతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇక, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంతమంది కార్యదర్శులు ముడుపులు ఇచ్చి అక్రమ డిప్యూటేషన్లు పొందినట్లు గ్రామాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారాల వెనుక ఉన్నత స్థాయి అధికారుల ప్రమేయం ఉందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.
జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖకు పూర్తి సమాచారం ఇవ్వకుండా నోటీసులు జారీ చేశారనే గుసగుసలు వినిపించడం ఈ వ్యవహారానికి మరింత ప్రాధాన్యం తెచ్చింది.
మొత్తానికి, ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీల్లో 15వ ఫైనాన్స్ నిధుల దుర్వినియోగం వెలుగులోకి రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
గత కొన్ని రోజుల క్రితం అధికారులు నోటీసులు జారీ చేసి అక్రమాలు జరిగినట్లు అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ముడుపులు తీసుకొని అక్రమార్కులను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది.
అధికారులు పారదర్శకంగా దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చిట్వేల్‌లో విషాద ఘటన

**రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద అకస్మాత్తుగా కుప్పకూలిన మాజీ సర్పంచ్**



**చిట్వేలి మే 4** :చిట్వేల్ పట్టణంలో సోమవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. కె. కందులవారి పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకట రమణ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు వచ్చిన సమయంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. అక్కడికక్కడే ఆయన నేలపై పడిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.

-ఘటనతో కలకలం -- స్థానికుల ఆందోళన

ఘటనను గమనించిన స్థానికులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే ఆయనను లేపేందుకు ప్రయత్నించి, పరిస్థితి విషమంగా ఉందని గుర్తించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

-ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి

స్థానికులు వెంటనే స్పందించి, ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే మార్గమధ్యంలోనే వెంకటరమణ మృతి చెందినట్లు తెలిసింది. వైద్యులు కూడా ఆయన అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు నిర్ధారించారు.

-స్వగ్రామానికి మృతదేహం తరలింపు -- గ్రామంలో విషాదం

వెంకటరమణ మృతదేహాన్ని అనంతరం ఆయన స్వగ్రామమైన కె. కందులవారి పల్లికి తరలించారు. ఈ వార్తతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆయన మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# రేణిగుంటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక- తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్



**రేణిగుంట మే 4:**తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు, మండలంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. రేణిగుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఇకపై తమ సమస్యల కోసం కలెక్టరేట్ వరకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి అర్జీలు ఇస్తున్నారని, దీనిని నివారించేందుకు మండల స్థాయిలోనే పరిష్కార వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మెడికల్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ తదితర అన్ని శాఖల అధికారులు ఉదయం నుంచే పాల్గొంటున్నారు. సోమవారం ఉదయం నాటికి మొత్తం 9 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఇందులో 7 రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 2 పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి.అర్జీలు ఇచ్చిన వారందరికీ తక్షణమే రసీదులను అందజేశామని, నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించకపోతే ఎండార్స్‌మెంట్ ద్వారా కారణాలు తెలియజేస్తామని తెలిపారు.ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారు కాబట్టి, ప్రభుత్వ సెలవులు మినహా మిగతా పని దినాలలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు. సమస్యలు ఉన్నవారు నేరుగా వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి 13వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బాలురు ఢ బాలికల పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ -- 2026లో మా విద్యార్థి బల్లెపోగు మూల్య తేజ విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 2వ స్థానం సాధించడంతో పాటు ప్రతిష్టాత్మకమైన "స్ట్రాంగ్ మ్యాన్" బిరుదును గెలుచుకున్నాడు.

**మా విద్యార్థి సాధించిన ఈ విజయంపై వాగ్దేవి విద్యా సంస్థల హర్షం వ్యక్తం చేశారు**





**ఎన్టీఆర్ మే 4**జగయ్యపేట్ట పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి 13వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బాలురు ఢ బాలికల పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ -- 2026లో మా విద్యార్థి బల్లెపోగు మూల్య తేజ విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 2వ స్థానం సాధించడంతో పాటు ప్రతిష్టాత్మకమైన "స్ట్రాంగ్ మ్యాన్" బిరుదును గెలుచుకున్నాడు.ఈ పోటీలు ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ ఇండియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా గౌరవనీయులు గంటెల వెంకటేశ్వర్లు విజేతకు పురస్కారం అందజేశారు.మా విద్యార్థి సాధించిన ఈ విజయంపై వాగ్దేవి విద్యా సంస్థల యాజమాన్యం డా. బుస్సా సురేష్ , సరిత , అకాడమిక్ డైరెక్టర్లు బుస్సా జ్వలిత్, సాయి లహరి , మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు. ఇలాంటి విజయాలు విద్యార్థుల కృషి, క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.-- వాగ్దేవి విద్యా సంస్థలు, మేనేజ్‌మెంట్ ఢ సిబ్బంది


# శింగనమలలో రైతులకు భారీ నష్టం -- గడ్డివాములకు నిప్పుపెట్టిన దుండగులు



**అనంతపురం 04:**అనంతపురం జిల్లా శింగనమల మండల పరిధిలోని పోతురాజు కాలువ గ్రామంలో దుర్ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతకాయల నాగన్న మరియు రైతు ఎస్. నాగరాజు తమ సుమారు 20 ఎకరాల వ్యవసాయ భూమిలో నిల్వ ఉంచిన రెండు గడ్డివాములను గుర్తు తెలియని దుండగులు నిప్పుపెట్టడంతో అవి పూర్తిగా దగ్ధమై బూడిదగా మారాయి. ఈ ఘటనతో రైతులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని సమాచారం అందుకున్న వెంటనే వైఎస్సార్సీపీ శింగనమల నియోజకవర్గ పరిశీలకుడు కంచి రెడ్డి భాస్కర్ రెడ్డి, తరిమెల కంచి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కంచి రెడ్డి కరుణాకర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత రైతులను పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కంచి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు రూ.20,000 నగదు సహాయం తో పాటు ఒక ట్రాక్టర్ గడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ శింగనమల నియోజకవర్గం మాజీ సమన్వయకర్త వీరాంజనేయులు, చక్రాయపేట గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ శెట్టిపల్లి నారాయణరెడ్డి, పాత్ర చిన్న వెంకటప్ప, మన్నెపాకుల వెంకటప్ప, రామసుబ్బయ్య, శివపురం, జలలుపురం శ్రీకాంత్ రెడ్డి, శెట్టిపల్లి నరసింహ రెడ్డి గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు. అదనంగా వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆలూరు బాలి రెడ్డి, ఎల్లూరి గోవర్ధన్ రెడ్డి, ఎల్లూరి కిట్టు రెడ్డి, రాము రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# నేటి వివాహ వ్యవస్థలో మార్పులు - సవాళ్లపై నిపుణుల మేధోమథనం
# వివాహ బంధం ఒక "సామాజిక బాధ్యత" - సైకాలజిస్ట్ డాక్టర్ పల్లవి

**ఎన్టీఆర్ డిస్టిక్ మే 4**జగ్గయ్యపేట పట్టణం, మారుతున్న సామాజిక పరిస్థితుల్లో వివాహ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు పరిష్కార మార్గాలపై ఆదివారం నిర్వహించిన ప్రత్యేక జూమ్ మీటింగ్ లో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. నిపుణుల పలు కీలక సూచనలు చేశారు. ప్రదాన వక్త పాల్గొన్న డాక్టర్ పల్లవి సైకాలజిస్ట్ మాట్లాడుతూ వివాహ బంధాన్ని కేవలం ఒక ఒప్పందంగా కాకుండా బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. మ్యాట్రిమోనియల్ గ్రూపుల ద్వారా కేవలం సంబంధాలు చూపడమే కాకుండా, కౌన్సెలింగ్ ద్వారా వారిలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు.డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ పెళ్లి విషయంలో యువతీ యువకులలో మానసిక ఒత్తిడి పెరిగిందని, అవసరమైన స్థాయి కంటే ఎక్కువ కోరికలు (ఎక్సపెక్టషన్స్) పెంచుకోవడం వల్ల వివాహాలు ఆలస్యమవుతున్నాయని విశ్లేషించారు.ప్రముఖ అడ్వకేట్ జే శ్రీనివాసరావు పెరుగుతున్న విడాకుల కేసుల గురించి మాట్లాడుతూ, చిన్న చిన్న విభేదాలకు కోర్టుల వరకు వెళ్లడం సరికాదని, సహనం మరియు అవగాహనతో బంధాలను కాపాడుకోవాలని సూచించారు.కార్యక్రమ నిర్వాహకులు కర్లపాటి




ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేటి తరం పెళ్లిళ్లలో వస్తున్న మార్పులను వివరించారు. సంబంధాల ఎంపికలో తల్లిదండ్రులు కేవలం ఆస్తులకు, జాతకాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోని సరయిన సమయానికి వివాహం చేయాలని సూచించారు. యువతలో పెరుగుతున్న వివాహ విముఖత సామాజికంగా ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. వివాహాన్ని కేవలం ఇద్దరు వ్యక్తుల వ్యక్తిగత విషయంగానో లేదా రెండు కుటుంబాల కలయికగానో మాత్రమే చూడటం సరికాదన్నారు. వివాహాన్ని ఒక "సామాజిక బాధ్యత" బావించాలని పేర్కొన్నారు. సమాజం అనేది అనేక కుటుంబాల కలయికని ఒక ఆరోగ్యకరమైన వివాహ బంధం ద్వారా ఏర్పడే కుటుంబం సమాజానికి ఒక క్రమశిక్షణ కలిగిన పౌరులను అందిస్తుందని అన్నారు. కుటుంబాలు విచ్ఛిన్నమైతే ఆ ప్రభావం నేరుగా సమాజం మీద పడుతుందన్నారు. సాంస్కృతిక వారసత్వం, ఆర్థిక మరియు సామాజిక భద్రత వివాహం బంధం ద్వారానే సాధ్యపడతాయని పేర్కొన్నారు. సమాజంలోని మేధావులు, కుల పెద్దలు మరియు సామాజిక కార్యకర్తలు నేటి యువతకు హితబోధ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న నిపుణులు తల్లిదండ్రుల అంచనాలు, యువతలో పెరిగిన కోరికలు, పర్ఫెక్ట్ మ్యాచ్ కోసం నిరీక్షణ వల్ల కలిగే అనర్థాలు మరియు విడాకుల కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మ్యాట్రిమోనియల్ గ్రూప్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# మెడికల్ షాపులలోని గది ఉష్ణోగ్రత ని సరిగ మెయింటెయిన్ చేస్తున్నారా!

**ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రత వల్ల పాడైపోతున్న మందులు**

**అవి మింగితే ప్రమాదాలు కొని తెచ్చుకున్నటేనంటున్న మేధావులు ....**

**పట్టించుకొనే వారెవ్వరు .... సిపిఐ మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు**

**ఎన్టీఆర్ డిస్టిక్ మే 4:**జగ్గయ్యపేట పట్టణం,నియోజకవర్గంలో మానవాళి ఆరోగ్య అవసరాల కోసం ప్రైవేటు మెడికల్ షాపులు ఉన్నాయి.ఈ మెడికల్ షాపులలో అధికారుల పర్యవేక్షణ లోపభూయిష్టమనే చెప్పుకోవచ్చు.మెడికల్ షాపులు లైసెన్స్ మాత్రం అధికారులు మంజూరు చేసి చేతులు దులుపుకుంటున్నారనే వాదనలు లేకపోలేదు.పర్యవేక్షణ అధికారులు మాత్రం మెడికల్ షాపుల వారు చేతులు




తడుపుతున్నారనే పలువురు ఆరోపణలతో మెడికల్ షాపుల వారు నిబంధనలు సైతం గాలికి వదిలేసారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీనితో మెడికల్ షాపులలో గది ఉష్ణోగ్రత 15°C--25°C గా,ఫ్రిజ్ టెంపరేచర్ 2°C--8°C లో గా టెంపరేచర్ లాగ్ (daily record) మెయింటైన్ చేస్తేనే మందులు పాడవవని,లేకపోతే అవి పాడై రీయాక్షన్ కూడా అయ్యే ప్రమాదాలు లేకపోలేదనే అందరికి తెలిసిన విషయమే.ఎన్ని షాపుల వారు ఈ నిబంధనలను పాటిస్తున్నారో అధికారుల దగ్గర లెక్కలు లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అసలు వేసవి కాలం కావడం గది ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న ఈ తరుణంలో మెడికల్ షాపుల వారు నిబంధనల ప్రకారం పాటించాల్సిన ఉష్ణోగ్రత ను జగ్గయ్యపేట పట్టణం,నియోజకవర్గ ప్రాంతంలో ఎంతమంది పాటిస్తున్నారు.ప్రతి మెడికల్ షాపులను అధికారులు తనిఖీలు చేసి వేసవి దృష్టిలో పెట్టుకొని మందులు పాడు కాకుండా ఉండటానికి నిబంధనల ప్రకారం ఉండవలసిన గది ఉష్ణోగ్రతలను ప్రతి మెడికల్ షాపుల వారు పాటించేలా చర్యలు చేపట్టి ప్రజారోగ్యాలను కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు అధికారులను కోరుతున్నారు

# పెన్నహోబిళం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీగా రథోత్సవం నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, 04 :**ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీగా రథోత్సవం నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీ నుంచి మే 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను సజావుగా నిర్వహించాలన్నారు. ఈనెల 5వ తేదీన నిర్వహించే సూర్యప్రభ వాహనోత్సవం, 6వ తేదీన నిర్వహించే మడుగుతేరు (రథోత్సవం) మరియు ఆ మరుసటి రోజు తదితర కార్యక్రమాల సందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమైన రథోత్సవం సందర్భంగా భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని, రథోత్సవం మరుసటి రోజు కూడా ఎటువంటి సమస్యలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన చోట బ్యారికేడ్ల ఏర్పాటు, క్యూలైన్లలో నిలుచున్న వారికి త్రాగునీటి సరఫరా చేయడం, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం, శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీస్ వారి సూచనలతో ఎంట్రీలకు పలు ఎగ్జిట్ లను ఏర్పాటు చేయాలని, అవసరమైన రోప్ పార్టీలను, బందోబస్తును పకడ్బందీగా పోలీస్ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ ఎం ఆర్టీసీ వారు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు.

గుంతకల్లు ఆర్డీఓ ముందుగా వెళ్లి సూర్య ప్రభ వాహనోత్సవం, రథోత్సవం ఏర్పాట్లను రెండు రోజులపాటు పరిశీలించి అన్ని ఏర్పాట్లను సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. దేవాదాయ శాఖ, ఏపీఎస్పీడీసీఎల్, ఆర్డబ్ల్యూఎస్, పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆర్ ఎం ఆర్టీసీ సమన్వయంతో పనిచేసి లోటుపాట్లు లేకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి, పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి రమేష్ బాబు, ఉరవకొండ తహసీల్దార్, ఎంపిడిఓ రవి, సిఐ మహానంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో త్రాగునీటి పథకాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..

**అనంతపురం 04:**రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్.వేసవి నేపథ్యంలో జిల్లాలో త్రాగునీటి పథకాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర ఆర్థిక ఢ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు.సోమవారం ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యుల క్యాంపు కార్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులతో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో శ్రీ



సత్యసాయి వాటర్ బోర్డు మరియు శ్రీరామరెడ్డి త్రాగునీటి పథకంకు సంబంధించిన బిల్లులు, వర్కర్ల సమస్యలు, జీత భత్యాలు, ఆర్డబ్ల్యుఎస్ కింద సిపిడబ్ల్యు పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవిలో జిల్లాలో ఎలాంటి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శ్రీ సత్యసాయి వాటర్ బోర్డు మరియు శ్రీరామరెడ్డి త్రాగునీటి పథకం, సిపిడబ్ల్యు పథకాలకి సంబంధించిన బిల్లులు, జీత భత్యాల చెల్లింపు చేపట్టాలని మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు. పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపు చేసి త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా సమస్య వచ్చినా యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

# ఇసుక మాఫియాపై కొమరా వెంకట నరసయ్య ధ్వజం..

**ఒంటిమిట్ట,మే 4 :**రాజంపేట నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా భారీ స్థాయిలో జరుగుతోందని టీడీపీ రాష్ట్ర మాజీ డైరెక్టర్, సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య తీవ్ర ఆరోపణలు చేశారు.ఒంటిమిట్టలోని ఓ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మందరం, నందలూరు, టంగుటూరు, ఆడిపూరు, ఒంటిమిట్ట మండలాల్లోని దర్జీపల్లి క్వారీల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. చెయ్యేరు, పెన్నా నదుల పరిధిలో హిటాచీలు, జేసీబీలు ఉపయోగించి నదులను ఖాళీ చేస్తున్నారని, రాళ్లు కనిపించే స్థాయికి తవ్వకాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ సుమారు 25 భారీ టిప్పర్లతో ఇసుకను బెంగళూరు, చెన్నై, కందుకూరు వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ అక్రమ రవాణా వెనుక రాజకీయ, అధికార అండ ఉందని ఆరోపిస్తూ



గనుల శాఖ అధికారులు మామూళ్ల మత్తులో పని చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు.భూగర్భ గనుల శాఖ అధికారులపై ఏసీబీ విచారణ జరిపి వారి బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమాలను పూర్తిగా వెలికితీయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో కూడా వేల కోట్ల రూపాయల ఇసుక దోపిడీ జరిగిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో కూడా ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల్లో ప్రభుత్వంపై చెడ్డ అభిప్రాయం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మాజీ నాయకులు ఉన్నం కిరణ్ స్వామి,పుత్త రామచంద్రయ్య, మామిళ్ళ ఈశ్వరయ్య, పామూరు సుబ్రమణ్యం, డాక్టర్ శివకుమార్, గంగపేరు కృష్ణారెడ్డి, పత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వన్డే ప్రపంచకప్ టీమ్ నుంచి పంత్ ఔట్!



ఈ ఏడాది ప్రారంభంలో టీమ్‌ఇండియా చివరిసారిగా న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడింది. ఆ సిరీస్‌లో రిషబ్ పంత్‌ను జట్టులోకి తీసుకున్నారు. కానీ పక్కటెముకల గాయం కారణంగా సిరీస్ ప్రారంభానికి ముందే అతను వైదొలగాల్సి వచ్చింది. అయితే ప్రస్తుతం వన్డే జట్టు నుంచి రిషభ్ పంత్ తన స్థానాన్ని కోల్పోయే పరిస్థితి కనిపిస్తోంది. అతని స్థానంలో సంజూ శాంసన్ లేదా ధ్రువ్ జురెల్‌ను వికెట్ కీపర్‌గా పరిశీలించే అవకాశం ఉంది. ప్రస్తుతం జరుగుతోన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో పంత్ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న క్రమంలో సంజూ శాంసన్ బ్యాటర్‌గా వికెట్ కీపర్‌గా రాణిస్తున్నాడు. ఇదే సీజన్‌లో రెండు సార్లు సెంచరీలు చేసిన శాంసన్.. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ధోనీ తర్వాత ప్రధాన కీపర్‌గా తన స్థానాన్ని పదిల పరుచుకున్నాడు. భారత్ చివరిసారిగా జనవరిలో న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడింది. ఆ సిరీస్‌లో పంత్‌ను జట్టులోకి తీసుకున్నారు, కానీ పక్కటెముకల గాయం కారణంగా సిరీస్ ప్రారంభానికి ముందే అతను వైదొలగాల్సి వచ్చింది, అతని స్థానంలో జూరెల్‌ను ఎంపిక చేశారు. పంత్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ పంత్ ఇప్పుడు మరోసారి ఎంట్రీ ఇచ్చింది. అయితే, అతను ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 145.79 స్ట్రైక్ రేట్‌తో కేవలం 189 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇప్పటి వరకు ఒక్క హాఫ్ సెంచరీ కూడా నమోదు కాకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున శాంసన్ ప్రదర్శనలతో సెలెక్టర్లను ఆకట్టుకున్నాడు. అతను ఎనిమిది మ్యాచ్‌లలో రెండు సెంచరీలతో సహా 304 పరుగులు చేశాడు. టీ20 ప్రపంచ కప్‌లో భారత్ విజయం సాధించడంతో అతని అద్భుతమైన ఫామ్ కొనసాగింది. ఇటీవలే జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో అతను 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా ఎంపికయ్యాడు. మరోవైపు రిషబ్ పంత్ తన చివరి వన్డేను ఆగస్టు 2024లో ఆడాడు. అతను ఈ ఫార్మాట్‌లో 27 ఇన్నింగ్స్‌లలో 33.50 సగటుతో 871 పరుగులు రాబట్టాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. శాంసన్ 16 వన్డేలు ఆడి, ఒక సెంచరీ, ఆరు హాఫ్ సెంచరీలతో సహా 56.66 అద్భుతమైన సగటుతో 510 పరుగులు సాధించాడు. అతను ఆడిన చివరి వన్డే డిసెంబర్ 2023లో దక్షిణాఫ్రికా పర్యటనలో జరిగింది. అక్కడ అతను 78 పరుగుల విజయంతో పాటు 114 బంతుల్లో 108 పరుగులు చేశాడు.

# టీ-20 వరల్డ్ కప్ జట్టుకు శ్రీచరణి ఎంపిక



యువ క్రికెటర్ శ్రీచరణి టీ-20 వరల్డ్ కప్ జట్టుకు ఎంపికైంది. ఈ ఏడాది జూన్ 12 నుంచి ఇంగ్లండ్‌లో మహిళల టీ-20 ప్రపంచకప్ జరగనుంది. కడప జిల్లా వీఎన్‌పల్లె మండలం ఎర్రమల్లపల్లె గ్రామానికి చెందిన శ్రీచరణి గతేడాది ఉమెన్స్ వరల్డ్‌కప్‌లో భారత మహిళా జట్టు తరఫున అన్ని మ్యాచ్‌ల్లో ప్రతిభ కనబరచింది. కీలక సమయాల్లో ప్రత్యర్థుల వికెట్లు కూల్చడంతో పాటు పరుగులివ్వకుండా కట్టడి చేసి కోట్లాది అభిమానులను సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఉమెన్స్ టీ-20 వరల్డ్ కప్‌కు జట్టులో మళ్లీ చోటు దక్కించుకోవడంపై జిల్లా క్రికెట్ అసోసియేషన్‌తో పాటు జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారత జట్టులో స్థానం దక్కించుకోవడం చాలా మంది కలగా భావిస్తుంటారు. అలాంటిది ఏకంగా ప్రపంచకప్ బరిలో దిగే అవకాశం వస్తే ఎలా ఉంటుందో కదూ! అందులోనూ అరంగేట్రం చేసిన కొన్ని నెలలకే ఈ అవకాశాన్ని దక్కించుకుంది తెలుగమ్మాయి నల్లపురెడ్డి శ్రీచరణి. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకున్న ఈ స్పిన్నర్ భారత మహిళా జట్టు తొలిసారిగా వరల్డ్ కప్ గెలవడంలో కీలకపాత్ర పోషించింది. కడపకు చెందిన 21 ఏళ్ల శ్రీచరణి మొదట బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో ఖో క్రీడాకారిణి. క్రికెట్ ఆటకు ఉన్న క్రేజ్ కాస్తా ఆమెను ఇటు వైపు ఆకర్షించింది. ఫాస్ట్ బౌలర్‌గా కెరీర్ ఆరంభించిన శ్రీచరణి అందులో సఫలం కాకపోవడంతో స్పిన్నర్‌గా తనను తాను తీర్చిదిద్దుకుంది. దేశవాళీ పోటీల్లో బంతిని గిరగిరా తిప్పుతూ స్థిరంగా రాణించింది. ఈ నేపథ్యంలో గతేడాది మహిళా ఐపీఎల్‌లో దిల్లీ క్యాపిటల్స్ శ్రీచరణికి రూ.55 లక్షలు పెట్టి దక్కించుకుంది. ఈ ఏడాది మార్చిలో సీనియర్ మహిళల టోర్నీలో భారత్-బి జట్టు తరఫున ఆడినప్పటికీ జాతీయ జట్టుకు ఆడే అవకాశం త్వరగా దక్కడం తన ప్రతిభకు నిదర్శనం అని చెప్పుకోవచ్చు. లెఫ్ట్ ఆర్మ్ బౌలర్ కావడం, ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ రాణిస్తుండడంతో భారత్ సీనియర్ జట్టు నుంచి ఆహ్వానం అందుకుని శ్రీలంకపై అరంగేట్రం చేసింది. ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవడం మామూలు విషయం కాదని సీనియర్లు చెప్తుంటారు. ఎంతో మంది సీనియర్లు, కొత్త ప్లేయర్లు రేసులో ఉండడంతో కొత్తగా వచ్చిన శ్రీచరణికి అవకాశం దక్కుతుందని ఎవరూ ఊహించలేదు. సెలక్టర్లు అనుభవం కన్నా నైపుణ్యానికి ప్రాధాన్యం ఇవ్వడంతో కల నెరవేరింది. తొలిసారిగా ఆడిన అంతర్జాతీయ మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీలంక పిచ్‌లపై పట్టు సాధించింది. అత్యధిక వికెట్లు పడగొట్టకున్నా సెలెక్టర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ కీలకంగా మారింది. వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో ఆ జట్టు బ్యాటర్లను కట్టడి చేయడంలో శ్రీచరణి కీలక పాత్ర పోషించింది. బ్యాటర్ల కదలికలను పసిగట్టడం, ప్రతి బంతినీ వైవిధ్యంగా విసరడం శ్రీచరణి ప్రత్యేకత. వ్యూహాత్మకంగా బంతి వేగాన్ని తగ్గించడంతో పాటు ఒక బంతిని స్పిన్ చేసి మరొక బంతిని నేరుగా వేయడం ద్వారా ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడేసేది. ఇప్పటిదాకా 17 వన్డేల్లో 22 వికెట్లు పడగొట్టిన శ్రీచరణి ప్రపంచకప్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో దీప్తిశర్మ తర్వాత రెండో స్థానం దక్కించుకుంది. వరల్డ్ కప్‌లో 9 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు తీసిన చరణి ఇదే జోరు కొనసాగిస్తే భారత్‌కు మరిన్ని విజయాలు అందించడం ఖాయం అని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# బ్యాటింగ్ వైఫల్యంతో సన్‌కు ఓటమి..



సొంతగడ్డపై డబుల్ హ్యాట్రిక్ విజయాలు సాధించాలని ఉవ్విళ్లూరిన సన్ రైజర్స్ కు భంగపాటు ఎదురైంది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ లో - వికెట్లతో పరాజయం పాలైంది. అంతకుముందు టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ 19 ఓవర్లలోనే 165 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ సూపర్బ్ ఫిఫ్టీ (28 బంతుల్లో 61, 9 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వరణ్ చక్రవర్తికి మూడు వికెట్లు దక్కాయి. అనంతరం కేకేఆర్ టార్గెట్ ను ఈజీగా ఛేజ్ చేసింది. కేవలం 18.2 ఓవర్లలో 3వికెట్లకు 169 పరుగులు చేసి గెలుపొందింది. వన్ డౌన్ బ్యాటర్ అంగ్ క్రిష్ రఘువంశీ స్టన్నింగ్ ఫిఫ్టీ (47 బంతుల్లో 59, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. కమిన్స్, శివాంగ్, సాఖిబ్ హుస్సేన్ కు తలో వికెట్ దక్కింది. ఈ విజయంతో కోల్ కతా తన ప్లే ఆఫ్ అవకాశాలను సజీవంగానే ఉంచుకుంది. మరోవైపు ఈ మ్యాచ్ లో గెలిస్తే టేబుల్ టాపర్ అయ్యే సువర్ణావకాశాన్ని సన్ చేజార్చుకుంది. ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన కేకేఆర్ కు ఓపెనర్లు ఫిన్ అలెన్ (13 బంతుల్లో 29, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), కెప్టెన్ అజింక్య రహానే (36 బంతుల్లో 43, 4 ఫోర్లు, 1 సిక్సర్) అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా మళ్లీ జట్టులోకి వచ్చిన ఫిన్.. ఆరంభ ఓవర్ నుంచి సిక్సర్లతో రెచ్చిపోయాడు. తక్కువ సమయమే గడిపినా కానీ ఇంపాక్ట్ వేశాడు. ఎట్టకేలకు అతడిని కమిన్స్ పెవిలియన్ కు పంపాడు. ఆ తర్వాత రఘువంశీతో కలిసి ఇన్నింగ్స్ ను రహానే ముందుకు నడిపించాడు. వీరిద్దరూ సాధికారికంగా ఆడటంతో స్కోరు బోర్డు పరుగులెత్తింది. పవర్ ప్లేలో 71 పరుగులను పిండుకుంది. రఘువంశీ-రహానే ఇద్దరు కలిసి, ఆతిథ్య బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ స్కోరును నడిపించారు. ఈక్రమంలో అర్థ సెంచరీకి చేరువైన రహానేను సాఖిబ్ హుస్సేన్ బోల్తా కొట్టించాడు. దీంతో 84 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత రింకూ సింగ్ (22 నాటౌట్) తో కలిసి ఇన్నింగ్స్ ను నడిపించే ప్రయత్నం చేశాడు రఘువంశీ. ఈక్రమంలో 39 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత రఘువంశీ ఔటైనా.. రింకూ, కామెరూన్ గ్రీన్ (3 నాటౌట్) తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.


# రీ-ఎంట్రీ ధోనీ నిర్ణయంపైనే ఉంది

## • సీఎస్కే యాజమాన్యం స్పష్టత



ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్నా సీఎస్కే అభిమానులు మాత్రం తమ ఆరాధ్య దైవం ఎంఎస్ ధోనీ స్టేడియంలోకి ఎప్పుడు వస్తాడా అని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ సీజన్ ప్రారంభంలోనే పిక్క కండరాల గాయం బారిన పడిన ఎంఎస్ ధోనీ.. ఇప్పటివరకు సీఎస్కే ఆడిన 9 మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఆడలేదు. అయితే తాజాగా ఆయన ఫిట్‌నెస్‌పై సీఎస్కే యాజమాన్యానికి చెందిన ఓ ఉన్నతస్థాయి ప్రతినిధి కీలక విషయాలను వెల్లడించారు. ధోనీ ప్రస్తుతం నెట్స్‌లో వికెట్ కీపింగ్, బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ తన పనిభారాన్ని పెంచుకుంటున్నారని జట్టు యాజమాన్యం పేర్కొంది. "ధోనీ తన రీ-ఎంట్రీ కోసం చాలా కష్టపడుతున్నారు. ఆయన శిక్షణపై పూర్తి దృష్టి సారించారు. అయితే ఆయన ఎప్పుడు మ్యాచ్ ఆడతారనేది మాత్రం ఎవరికీ తెలియదు. అది పూర్తిగా ధోనీ తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది" అని సీఎస్కే ప్రతినిధి స్పష్టం చేశారు. ఫ్రాంచైజీ యజమాన్యం కూడా ధోనీపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదని.. ఆయన సిద్ధంగా ఉన్నానని చెబితేనే బరిలోకి దిగుతారని సమాచారం. ఈ సీజన్‌లో ధోనీ లేకపోవడం సీఎస్కే ప్రదర్శనపై స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చెన్నై జట్టు 9 మ్యాచ్‌ల్లో కేవలం 4 విజయాలతో ఆరో స్థానంలో ఉంది. ధోనీ లేని మిడిలార్డర్ తడబడుతుండటంతో ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. జట్టుకు వెన్నెముకగా ఉండే ధోనీ గైర్హాజరీతో పాటు ఆయుష్ మాత్రే, ఖలీల్ అహ్మద్, నాథన్ ఎల్లిస్ వంటి కీలక ఆటగాళ్లు గాయాల పాలుకావడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టింది. మే 5న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో సీఎస్కే తన తదుపరి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లోనైనా ధోనీ మైదానంలోకి అడుగుపెడతారో లేదో చూడాలి. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో చెన్నైకి 5 టైటిళ్లు అందించి, 10 సార్లు ఫైనల్ చేర్చిన ధోనీని ఈ సీజన్‌లో కనీసం ఒక్కసారైనా పసుపు రంగు జెర్సీలో చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు. మ్యాచ్ రోజు టాస్ సమయంలోనే దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఐపీఎల్‌లో 'గర్ల్‌ఫ్రెండ్ కల్చర్'పై బీసీసీఐ ఆగ్రహం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో కొందరు ఆటగాళ్లు తమ గర్ల్ ఫ్రెండ్స్‌తో తిరుగుతూ కనిపిస్తున్న ఫోటోలు, వీడియోలు తీవ్ర దుమారానికి దారితీస్తున్నాయి. ఈ విషయంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్లేయర్స్ అంతా తమ ప్రియురాళ్లతో కలిసి టీమ్ బస్సుల్లో ప్రయాణిస్తూ, హోటళ్లలో బస చేస్తూ తరచుగా కనిపించడమే ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో బీసీసీఐ చర్చలు జరిపి ఓ కీలక నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తుందని తెలిసింది. హార్దిక్ పాండ్య, యశస్వి జైస్వాల్, ఇషాన్ కిషన్, అర్ష్‌దీప్ సింగ్ వంటి పలువురు ఆటగాళ్లు తమ స్నేహితురాళ్లతో కలిసి ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో తిరుగుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వ్యవహారం బీసీసీఐ దృష్టికి చేరడంతో వెంటనే చర్యలపై చర్చ మొదలైనట్లు తెలుస్తోంది. బీసీసీఐ పాలసీ ప్రకారం ఆటగాళ్లతో కలిసి ప్రయాణించడానికి, హోటళ్లలో బస చేయడానికి కేవలం భార్యలు, కుటుంబ సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుంది. అయితే, 'అఫీషియల్ గర్ల్‌ఫ్రెండ్'(అధికారికంగా ప్రకటించిన) అనే పేరుతో కొందరు అనుమతులు పొందుతున్నారన్న వార్తలు బోర్డును ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అసలు ఇలాంటి నిబంధన ఎక్కడి నుంచి వచ్చిందనే అంశంపై బీసీసీఐలోనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే కొంతమంది ఆటగాళ్ల భాగస్వాములు సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లుయెన్సర్లుగా ఉండటం కూడా వివాదానికి దారితీసింది. వారు గతంలో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినట్లు వచ్చిన ఆరోపణలు బీసీసీఐకి మరింత చిక్కులు తెచ్చాయి. ఇది యాంటీ కరప్షన్ యూనిట్‌కు కూడా ఆందోళన కలిగిస్తున్న అంశంగా మారింది. ఇదే సమయంలో కొందరు ఆటగాళ్లు తమ పార్టనర్స్‌తో వ్యక్తిగత విభేదాలకు దిగినట్లు, పోలీస్ ఫిర్యాదుల వరకూ వెళ్లినట్లు సమాచారం. ఈ పరిణామాలు ఐపీఎల్‌తో పాటు బీసీసీఐ ప్రతిష్ఠపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. "ఇప్పుడే ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో ఇది మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. జట్టు బస్సుల్లో కూడా ఆటగాళ్లు తమ గర్ల్‌ఫ్రెండ్స్ కోసం వేచి ఉండే ఘటనలు గమనించాం. ఇలాంటి అంశాలపై సమగ్ర విచారణ అవసరం" అని బీసీసీఐకి చెందిన ఒక అధికారి పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై బీసీసీఐ త్వరలోనే సమగ్ర విచారణ చేపట్టే అవకాశముందని సమాచారం. నిబంధనలు ఉల్లంఘించిన ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకునే దిశగా బోర్డు ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో ఆటగాళ్ల ప్రవర్తన మరోసారి చర్చనీయాంశంగా మారగా, బీసీసీఐ తీసుకునే నిర్ణయాలు ఇప్పుడు కీలకంగా మారాయి. ఇదిలా ఉండగా ఐపీఎల్ సీజన్ ప్రారంభమవగానే వాటితో పాటు వివిధ రకాల స్కామ్‌లు కూడా మొదలవుతాయి. అందులో భాగంగా కొత్తగా ఐపీఎల్ టికెట్ల పేరుతో ఓ మోసం బయటపడింది. కొందరు మోసగాళ్లు ప్రముఖుల పేర్లతో ఫోన్ కాల్స్, నకిలీ అధికారిక లేఖలను ఉపయోగించి ఐపీఎల్ టికెట్లను సంపాదిస్తున్నారు. ఈ మేరకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీసులు ఆ మోసాన్ని బట్టబయలు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉప్పల్ స్టేడియంలో టికెట్ల కోసం అశోక్ అనే వ్యక్తి, మరో ఇద్దరితో కలిసి తాము న్యాయమూర్తులు, ఉన్నతాధికారులమంటూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కార్యవర్గ సభ్యులకు ఫోన్ కాల్స్ చేశారు.

# జైహనుమాన్‌లో అక్షయ్ ఖన్నా ?



టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను హాలీవుడ్ రేంజ్‌లో విస్తరిస్తున్నారు. ప్రస్తుతం అందరి కళ్లు ఆయన ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 'జై హనుమాన్'పైనే ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ సినిమాలో ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్‌కు సంబంధించి ఇప్పుడు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా నటనకు ఫిదా అయిన ప్రశాంత్ వర్మ, ఆయనను 'జై హనుమాన్' ప్రాజెక్టులోకి కూడా ఆహ్వానించినట్లు సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ యూనివర్స్‌లోని 'మహాకాళి' చిత్రంలో అక్షయ్ ఖన్నా 'శుక్రాచార్యుడి' గా కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. అక్షయ్ ఖన్నా పోషించబోయే పాత్రపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 'మహాకాళి'లో ఆయన చేస్తున్న శుక్రాచార్యుడి పాత్రకు, 'జై హనుమాన్'లోని పాత్రకు ఏమైనా లింక్ ఉంటుందా? లేక ఇది సరికొత్త పాత్రనా? అన్నది మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రశాంత్ వర్మ తన యూనివర్స్‌లోని పాత్రలను ఒకదానితో ఒకటి అనుసంధానించడంలో దిట్ట కాబట్టి, అక్షయ్ ఖన్నా ఎంట్రీ ఈ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తోంది. కేవలం బాలీవుడ్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొనే కాకుండా, పాత్రకు ఉన్న వెయిటేజ్ కారణంగానే ఆయనను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. క 'జై హనుమాన్'లో కన్నడ స్టార్, 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి లీడ్ రోల్ హనుమంతుడుగా చేస్తున్న విషయం తెలిసిందే. రిషబ్ శెట్టి లాంటి పవర్‌ఫుల్ పర్ఫార్మర్‌కు తోడు అక్షయ్ ఖన్నా వంటి వెర్సటైల్ యాక్టర్ తోడవ్వడం సినిమాకు పెద్ద అసెట్ కానుంది. ప్రశాంత్ వర్మ విజన్ ప్రకారం, ఈ యూనివర్స్‌లో ప్రతి పాత్రకు ఒక ప్రాముఖ్యత ఉంటుంది, కాబట్టి అక్షయ్ ఖన్నా రోల్ కూడా కథను మలుపు తిప్పేలా ఉంటుందని టాక్. మొత్తానికి ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను పాన్-ఇండియా లెవల్‌లో స్టాం÷-రగ్‌గా బిల్డ్ చేస్తున్న తీరు చూస్తుంటే, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం ఖాయమనిపిస్తోంది. 'జై హనుమాన్'లో అక్షయ్ ఖన్నా రోల్‌కు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

--------------------

# సొంత కథతో సిద్ధం అవుతున్న రామ్



దేవదాసుతో వెండితెరకు పరిచయమైన రామ్ తన ఎనర్జీతో, డ్యాన్స్‌తో, యాక్టింగ్‌తో టాలీవుడ్‌ను ఊపేశాడు. లవర్ బాయ్‌గా అమ్మాయిల మనసు గెలిచిన రామ్, ఇస్మార్ట్ శంకర్ తో మాస్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. కానీ, గడిచిన కొంతకాలంగా రామ్ కెరీర్ ఒక విచిత్రమైన సందిగ్ధంలో పడింది. వరుస ఫ్లాపులు.. అంచనాలు తప్పిన లెక్కలు. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రామ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్. రామ్ కెరీర్‌ను ఒకసారి గమనిస్తే.. అటు క్లాస్ సినిమాలతో పాటు, మాస్ సినిమాలతోనూ సత్తా చాటుకున్నారు. ఇక కరోనా కు ముందు వచ్చిన ఇస్మార్ట్ శంకర్ రామ్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచింది. పూరీ జగన్నాథ్ మార్క్ మేనరిజమ్స్‌తో రామ్ ఊరమాస్ అవతారంలో అదరగొట్టాడు. కానీ ఆ తర్వాత వచ్చిన రెడ్, ది వారియర్, స్కంద, చివరకు డబుల్ ఇస్మార్ట్ కూడా ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోయాయి. రీసెంట్ మూవీ ఆంధ్రా కింగ్ కథ పరంగా బాగుందని ప్రశంసలు దక్కించుకున్నా, కమర్షియల్‌గా రామ్‌కు కావాల్సిన పెద్ద బ్రేక్ ఇవ్వలేకపోయింది. దీంతో రామ్ తన కెరీర్ పట్ల పూర్తిస్థాయి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఒక హీరో వరుస ఫ్లాపుల్లో ఉంటే కొత్త దర్శకుల కోసం వెతుకుతారు. కానీ రామ్ ఆలోచన డిఫరెంట్‌గా ఉంది. తన బలాలు ఏంటి? బలహీనతలు ఏంటి? అనేది ఒక నటుడిగా తనకన్నా బాగా ఇంకెవరికి తెలుస్తుంది అనుకున్నాడట. అందుకే తన తదుపరి సినిమాకు తానే కథను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. మొదట కథ ఇచ్చి వేరే దర్శకుడితో చేయిద్దాం అనుకున్నా, చివరి నిమిషంలో మనసు మార్చుకుని మెగాఫోన్ పట్టాలని డిసైడ్ అయ్యాడట. సినిమాల ఎంపికలోనూ, మేకింగ్ ప్రాసెస్‌లోనూ రామ్ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. ఇప్పుడు అదే అనుభవంతో తన సొంత బ్యానర్ స్రవంతి మూవీస్ లో ఈ భారీ ప్రాజెక్టును తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో అడవి శేష్, విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోస్ తమ సొంత కథలతో సక్సెస్ అవుతున్నారు. ఇప్పుడు రామ్ కూడా అదే బాటలో ప్రయాణించి తన ఫేట్‌ను మార్చుకోవాలని చూస్తున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న త్రిష





సీనియర్ హీరోయిన్ త్రిష కృష్ణన్ సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి సేవలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంది. సాధారణంగా సెలబ్రిటీలు తిరుమలకు వెళ్లడం కొత్తేమీ కాదు. అయితే ఈసారి త్రిష పర్యటన ప్రత్యేకంగా మారడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఆమె పుట్టినరోజు కావడం, మరొకటి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇదే రోజున వెలువడటం. తిరుమలలో త్రిష దర్శనానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చినట్లు కొందరు భావిస్తుండగా, మరికొందరు దీని వెనుక రాజకీయ కోణం కూడా ఉందని అంటున్నారు. ఇటీవల తమిళనాడు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన స్టార్ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేసింది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌లో ఈ పార్టీకి అనుకూల ఫలితాలు రావచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ పార్టీ విజయాన్ని కోరుకుంటూ త్రిష తిరుమలకు వచ్చిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఇక గత కొంతకాలంగా విజయ్, త్రిష మధ్య వ్యక్తిగత సంబంధంపై కూడా రూమర్లు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల మధ్య త్రిష ఈ సమయంలో తిరుమల రావడం మరింత చర్చనీయాంశంగా మారింది. అయితే మరోవైపు, ఇది పూర్తిగా వ్యక్తిగత ఆధ్యాత్మిక పర్యటన మాత్రమేనని కొందరు అభిప్రాయ పడుతున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకోవడం కోసం త్రిష తిరుమలకు వచ్చిందని, ఇందులో ఇతర అర్థాలు వెతకాల్సిన అవసరం లేదని అంటున్నారు. మొత్తానికి తమిళనాడు ఎన్నికల ఫలితాల ఉత్కంఠ మధ్య త్రిష తిరుమల పర్యటన ట్రెండింగ్ టాపిక్‌గా మారింది. ఇక విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఈ ఎన్నికల్లో ఎలా ప్రదర్శన చేస్తుందో మరికొన్ని గంటల్లో స్పష్టత

# కల్కి-2 షూటింగ్‌లో ప్రభాస్ చేరిక


ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898 -2' ఫ్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిని ÷నైల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. భారీ విఎఫ్ఎక్స్, యూనిక్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఫస్ట్ పార్ట్‌ను తెరకెక్కించిన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ ఈ చిత్రాన్నినిర్మించనున్నారు.




# కెనడా షోలో దిల్జీత్‌కు ఖలిస్థానీ సెగ.. ప్రదర్శన ఆపి స్ట్రాంగ్ వార్నింగ్



ప్రముఖ పంజాబీ గాయకుడు, నటుడు దిల్జీత్ దోసాంజ్‌కు కెనడాలో చేదు అనుభవం ఎదురైంది. తన 'ఆరా టూర్'లో భాగంగా కెనడాలోని కాల్గరీలో నిర్వహిస్తున్న సంగీత కచేరీలో కొందరు ప్రేక్షకులు ఖలిస్థాన్ అనుకూల జెండాలు ప్రదర్శించడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రదర్శనను మధ్యలోనే ఆపి, జెండాలు ఊపుతున్న వారిని ఉద్దేశించి ఘాటుగా స్పందించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.షో జరుగుతుండగా కొందరు ఖలిస్థాన్ జెండాలు ఊపడం గమనించిన దిల్జీత్ వెంటనే పాట ఆపేశాడు. నిర్వాహకులను పిలిచి, ఆ వ్యక్తులను వేదిక నుంచి బయటకు పంపాలని ఆదేశించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనపై వస్తున్న విమర్శలకు సమాధానమిచ్చాడు. "నేను ఏ వేదికపైకి వెళ్లినా పంజాబ్ గురించి, దాని సమస్యల గురించే మాట్లాడతాను. గతేడాది 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కేబీసీ) షోకు వెళ్ళింది కూడా పంజాబ్ కోసమే. జాతీయ మీడియా పంజాబ్ గురించి మాట్లాడటం లేదంటారు, అందుకే నేను అక్కడికి వెళ్లి పంజాబ్ సమస్యలను ప్రస్తావించాను" అని స్పష్టం చేశాడు.



# ఆదిత్యరాయ్‌తో డేటింగ్‌లో సుతారియా

బాలీవుడ్ లో ఇప్పుడు సినిమాల కంటే స్టార్ల వ్యక్తిగత జీవితాల చుట్టూనే ఎక్కువగా వార్తలు నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా హీరోహీరోయిన్ల డేటింగ్‌కు సంబంధించి, ఏ చిన్న టాపిక్ వచ్చినా.. అది సెన్సేషన్‌గా మారుతోంది. గతంలో ఇలాంటి డేటింగ్ వ్యవహారాల అనంతరం సెలబ్రిటీలు కొందరు మ్యారేజ్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఇలాంటి విషయాలు కామన్‌గా మారిపోరాయి. ఇప్పుడీ కామన్ పాయింట్‌లోకి మరో కొత్త జంట వచ్చి చేరారు. 'ఆషికీ2', 'ఓకే జాను' చిత్రాల ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్.. 'తడప్', 'హీరోపంతి 2' ఫేమ్ తారా సుతారియా డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా సర్కిల్స్‌లో వార్తలు సెన్సేషన్‌గా మారాయి. బాలీవుడ్‌లోని ప్రధాన మీడియా సంస్థలు వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని అధికారికంగా ధృవీకరించడంతో.. సోషల్ మీడియాలో వారిద్దరి గురించే డిస్కషన్ నడుస్తోంది. ఇటీవల జరిగిన పలు సినీ వేడుకలు, ప్రైవేట్ పార్టీల్లో వీరిద్దరూ జంటగా కనిపించడంతో అభిమానులకు ముందే అనుమానం వచ్చింది. కొన్నిరోజులుగా వీరి రిలేషన్‌పై వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ, అధికారికంగా ఎక్కడా రివీల్ కాలేదు. ఇప్పుడు ప్రధాన మీడియా సంస్థలే కన్ఫర్మ్ చేయడంతో.. ఇద్దరి మధ్య రిలేషన్ నిజమే అనేలా ఫ్యాన్స్ కూడా ఫిక్స్ అవుతున్నారు. ఇద్దరు నటులు తమ వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచినప్పటికీ, వరుసగా జంటగా కనిపిస్తుండటం మాత్రం వారి మధ్య ఏదో ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2026 ప్రారంభంలో ముంబైలో తారా సుతారియా తన కొత్త ఇంటికి మారిన సమయంలోనూ ఈ జోడీ సందడి చేయడం విశేషం. సోషల్ మీడియాలో నెటిజన్లు వీరిని 'పవర్ కపుల్' అంటుంటే.. వీరి క్లాసిక్, సైలెంట్ పర్సనాలిటీలు ఒకరికొకరు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com